

అనుదినం జనపక్షం
నవతెలంగాణ

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 02 ఫిబ్రవరి 2023

అపోలో ఫార్మసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్భాస్కర్, స్థానిక కార్పొరేటర్ చెన్నం మధుతో కలిసి 6వ డివిజన్ లోని మార్కెట్ రోడ్డు నందు అపోలో ఫార్మసీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అపోలో ఫార్మసీలో మెడిసిన్ చాలా తక్కువ ధరలు లభిస్తాయి. హనంకొండ నగరం లో ఫార్మసీ మెడిసిన్స్ చాలా ఉన్నాయి నగర ప్రజలు మెడిసిన్స్ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మిర్యాల్కార్ దేవేందర్ డివిజన్, గౌరవ అధ్యక్షులు రెడ్డి రాజేశ్వర్, డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి సుమన్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్, ఓరం ప్రదీప్ ,కిషోర్, కేస హరీష్, ఉమర్ కష్ణ భారస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపనపల్లిలో క్రికెట్ బ్యాట్లు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లిలో క్రీడాకారులకు సర్పంచ్ పంజా మహేష్, ఉప సర్పంచ్ సూరఅశోక్, ఎంపీటీసీ సూర రమేష్‌లు త్వరలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గోపనపల్లి యువకులకు క్రికెట్ బ్యాట్లు, టీ షర్టులు,స్పోర్ట్స్ లోయర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.అనంతరం వారు మాట్లాడారు.యువత విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో ముందుండాలని పట్టుదలతో కృషి చేసి విజయపథంలో నడవాలని సూచించి ఏజీఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటితరం యువతకి స్ఫూర్తిగా నిలుస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.



సర్కారు బడులకు సకల వసతులు

విద్యార్థుల బంగారు భవితవ్యానికి ప్రభుత్వ బడుల ధీమా.

మన ఊరు మన బడి కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

నవతెలంగాణ-దేవరుప్పుల

కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడుతున్నాయని, సర్కారు బడులలో సకల వసతులు ఏర్పాటు అవుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నేడు మండలంలోని లక్ష్మణ్ తండాలో మండల పరిషత్ ప్రాథమిక ఆరోగ్య పాఠశాలలో 12లక్షల 28 వేల రూపాయలు ఖర్చు చేసి కల్పించిన అధునాతన వసతులను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఎంత డబ్బులు ఖర్చు అయినా... స్కూల్ బాగా చేస్తాం... అయితే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెంచాలి... మంచి విద్య అందించాలి... సాయంత్రం ప్రైవేట్ టీచర్లు పెట్టి ట్యూషన్ చెప్పించాలని ప్రజాప్రతినిధులకు, బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. నా గ్రామం పర్వతగిరిలో నా కుటుంబం నుంచి 15 లక్షలు డిపాజిట్ చేశాం. ఇలా అన్ని గ్రామాల్లో ఆయా గ్రామస్తులు చేదోడు వాదోడుగా సాయం చేయాలని కోరారు. ఇంకో పెద్ద కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రిలను బాగు చేయడం చేపట్టారు.జనగామలో 500 కోట్లతో పెద్ద హాస్పిటల్, మెడికల్ కాలేజీ ఇస్తున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తండాలు బాగుపడ్డాయి.

జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ మన జిల్లాలో మనఊరు-మనబడి పథకం కింద మొదటిసారిగా లక్ష్మణ్ తండాలో ఆధునీకరించి పాఠశాల ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని విద్యార్థులకు, గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మన జిల్లాలో మనఊరు-మనబడి కింద 174 స్కూల్స్ మొదటి దశలో మంజూరు అయ్యాయి. ప్రతి స్కూల్లో మంచి నీరు, బాత్రూం, మరుగుదొడ్లు, టేబుల్స్, బోర్డ్స్, కొత్త ఫర్నీచర్ అందించాం. కాబట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ఈ వసతులు సద్వినియోగం చేసుకుని పిల్లల భవితవ్యం తీర్చి దిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జీసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యా శాఖ అధికారి కె.రాము, మన ఊరు - మన బడి ప్రత్యేక అధికారి వినోద్ కుమార్, ఎంపీపీ బసవ సావిత్రి , జెడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రామి రెడ్డి, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ కష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ భూక్యా వీరేశ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి. వీరారెడ్డి పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత

మహిళ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మనబడి కార్యక్రమంలో నూతనంగా తీర్చిదిద్దుకున్న పాఠశాల తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేది పేద విద్యార్థులు కాబట్టి వారికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఒక్క పాఠశాలకే ఈ విద్యా సంవత్సరంలో సుమారు 90 లక్షల రూపాయల వ్యయంతో మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెలలో పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అదే విధంగా గిరిజనేతరులకు కూడా హక్కు కల్పించే విధంగా కలెక్టర్ నివేదికను ఆధారంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ కలెక్టర్ కష్ణ ఆదిత్య ఐటీడీఏ పీవో అంకిత్ జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ప్రధానోపాధ్యాయులు కే రఘురాం జిల్లా ఈ ఈ హేమలత డి ఈ సంపత్ కుమార్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి సర్పంచ్ లావుడియా లక్ష్మి తాసిల్దార్ అల్లం రాజకుమార్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దివాకర్ జ్యోతి ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట

రూ.4.90 కోట్లతో అభివద్ధి పనులకు శంకుస్థాపన

కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో వసతుల కల్పన

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య రంగానికి, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పెద్ద పీట వేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని 13 గ్రామాలలో బుధవారం రెండు కోట్ల అరవై లక్షలతో 9 గ్రామపంచాయతీ భవనాలకు రెండు కోట్ల అరవై లక్షలతో సి రోడ్ల నిర్మాణాలకు, 50 లక్షల సిడిఎఫ్ నిధులతో చేపట్టనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక చిన్న గ్రామాలను కూడా పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని అన్నారు. ఒక్కో జిపి కి ఎన్ఆర్ఈజీఎస్ నుండి 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, అన్ని హంగులతో జీపి భవనాలు నిర్మించుకోవాలని సర్పంచ్లకు సూచించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశానికి డైరెక్షన్ ఇచ్చే స్థాయిలో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తమ గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకతి వనాలు, గ్రామ నర్సరీ, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ నిర్మాణాలు చేపట్టారని, ట్రాక్టరు ట్యాంకర్ ల కొనుగోలు, అర్హులందరికీ పెన్షన్ ఇస్తూ ప్రతి కుటుంబానికి పెద్ద కుమారుడిలా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని అన్నారు గ్రామాల అభివద్ధికి ముఖ్యమంత్రి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకోవచ్చి అభివద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచులు కూడా 4 నెలల్లో జీపి భవన నిర్మాణాలు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లత లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఏపీఓ కీర్తి అనిత, ఎంపీఓ రంజిత్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై
ఓరుగల్లు వాసుల పెదవి విరుపు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఒరిగిందేమి లేదు. విభజన చట్టంపై నీళ్లు చల్లారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ దక్కలేదు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీని పట్టించుకోలేదు. తెలంగాణ, ఎపి రాష్ట్రాల గిరిజన విశ్వవిద్యాలయాలకు రూ. 37 కోట్లు కేటాయించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని సర్కార్ కోరినా పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన 157 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా 157 నర్సింగ్ కాలేజీల ఏర్పాటు ప్రకటించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో ఒక్కటి కూడా మంజూరు చేయకపోవడం గమనార్హం. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న జి. కిషన్‌రెడ్డి రైల్వే ప్రాజెక్టులను కాని, విభజన చట్టంలోని హామిలను కాని అమలు చేయించడంలో విఫలమయ్యాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయాల పునరుద్ధరణకు సంబంధించి 50 ఏయిర్‌పోర్ట్‌లను పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో మామునూరు విమానాశ్రయం ఉండే అవకాశముందని తెలుస్తుంది. దీనిపై కూడా స్పష్టత రావాల్సి వుంది.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ ఉమ్మడి వరంగల్ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచింది. విభజన చట్టంలో భాగంగా రాష్ట్ర ఏర్పాటు సందర్భంలో ఇచ్చిన హామిల ఊసే బడ్జెట్‌లో కనిపించకపోవడం గమనార్హం. వరంగల్ జిల్లా చిరకాల వాంఛ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకుండాపోయింది. రైల్వే డివిజన్ ఏర్పాటు ఎండమావిగానే మిగిలింది. ములుగు జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయానికి ఎంత నిధులు కేటాయించారన్నది స్పష్టత లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గిరిజన విశ్వవిద్యాలయాలకు రూ.37 కోట్లు కేటాయించారు. ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. రైల్వేకు సంబంధించి మూడో రైల్వే లైన్, నూతన రైల్వే లైన్‌లు, పిట్‌లైన్ నిర్మాణం, పిఓహెచ్ షెడ్ నిర్మాణానికి ఎంత నిధులు కేటాయించింది స్పష్టత లేదు. రైల్వే శాఖకు గతంలో ఎన్నడూ లేనివిధంగా నిధులు కేటాయించినట్లు చెబుతున్నా, మన ప్రాంతానికి చెందిన రైల్వే సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారా ? లేదా ? అన్నది తెలియాల్సి వుంది. బయ్యారం స్టీల్ పరిశ్రమను బడ్జెట్‌లో విస్మరించారు.

ఆదాయపన్నులో ట్విస్ట్...

ఆదాయపన్నులో ఆర్థిక మంత్రి ఉద్యోగులకు ట్విస్ట్ ఇచ్చారు. వేతన జీవులకు ఆదాయపన్నులో వెసులుబాటు ఇచ్చినట్లు అంకెలగారడీ చేశారే తప్ప ఉద్యోగులకు ఒరిగిందేమి లేదు. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు ఇచ్చినట్లు పేర్కొన్నా రూ.3 నుండి రూ.6 లక్షల ఆదాయం వారికి 5 శాతం పన్ను విధించారు. అదేవిధంగా రూ.15 లక్షలపైచిలుకు ఆదాయానికి 30 శాతం పన్ను విధించారు. ఈ స్లాబ్‌లో రూ.1.87 లక్షల పన్ను నుండి రూ.1.5 లక్షల పన్నుకు కుదించారు. సంపన్నులకే ఆదాయపన్నును తగ్గించడం గమనార్హం.

నర్సింగ్ కాలేజీల ఊసే లేదు..

కేంద్ర ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన 157 మెడికల్ కాలేజీలకు అనుబంధంగానే బడ్జెట్‌లో 157 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలను మంజూరు చేశారు. రాష్ట్రానికి కేంద్రం మెడికల్ కాలేజీని మంజూరు చేయకపోవడం వల్ల నర్సింగ్ కాలేజీని ఇచ్చే అవకాశం లేదు.

బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం : బొట్ల చక్రపాణి, సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కన్వీనర్



కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఉపాధి హామి పథకం నిధులను రూ.89,400 కోట్ల నుండి రూ.60,000 కోట్లకు తగ్గించారు. రూ.29 వేల కోట్ల బడ్జెట్‌ను కోతపెట్టారు. రైల్వే ప్రాజెక్టులను పట్టించుకోలేదు. కేంద్రం రాష్ట్రంపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుంది. ఆహర సబ్సిడీని గత ఏడాదిపై 50 శాతం తగ్గించారు. ఆకలి సూచికలో మన దేశం 191 దేశాల్లో 140వ స్థానంలో నిలిచింది. విద్యంలో 33వ స్థానం, ఆరోగ్యంపై 66వ స్థానానికే పరిమితమైంది. ప్రజలు దారిద్ర్యంలోకి వెళ్తున్నా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం ఎన్‌పిఎల పేరిట రూ.12 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసింది.

ఓట్లడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు : నాయిని రాజేందర్‌రెడ్డి, డిసిసి హన్మకొండ జిల్లాధ్యక్షులు



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణను విస్మరించింది. విభజన చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారు. ఉపాధి హామి పథకానికి రూ.20 వేల కోట్లను తగ్గించారు. రాష్ట్రంలో 4గురు బిజెపి ఎంపీలుండి ఏమి సాధించలేకపోయారు. ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బిజెపి నేతలకు లేదు. కేంద్రం గతంలో మంజూరు చేసిన 157 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా 157 నర్సింగ్ కాలేజీలను మంజూరు చేసింది. ఇందులో ఒక్కటి కూడా తెలంగాణకు మంజూరు కాలేదు. కేంద్రం రాష్ట్రానికి మెడికల్ కాలేజీలను మంజూరు చేయలేదు కాబట్టి నర్సింగ్ కాలేజీలు కూడా రాష్ట్రానికి రావు.

రైతు కలల సాకారం చేసే బడ్జెట్ :
రావు పద్మ, బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు



కేంద్ర బడ్జెట్ రైతుల కలలను సాకారం చేసే బడ్జెట్‌గా వుంది. వేతన జీవులు, మధ్యతరగతి వర్గాలు ఎదురుచూస్తున్న ఆదాయపు పన్ను పరిమితిని రూ.7 లక్షలకు పెంచి పన్ను విధానంలో వెసులుబాటు కల్పించారు. వ్యవసాయ రుణాలకు రూ.20 లక్షల కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో 'శ్రీ అన్న' పథకం ద్వారా చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించారు. మహిళా సాధికారతకు వడ్డీ లేని రుణాలను కేటాయించారు. అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారత్‌కు ఈ బడ్జెట్ కొత్త శక్తిని అందిస్తుంది.

బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి :
తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



కేంద్ర ప్రభుత్వం మరోసారి బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపింది. బడ్జెట్‌పై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న ఆశలు మరోమారు అడియాశలయ్యాయి. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామిలు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీలను కేంద్రం విస్మరించింది. విభజన హామిలకు కేటాయింపులు జరుపకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం చేశారు. దేశంలో డిజిటలైజేషన్ పేరిట కార్పొరేట్ వర్గాలకే పెద్ద పీట వేశారు. వ్యవసాయాన్ని పూర్తిగా విస్మరించారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న మోదీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఉద్యోగకల్పన మాటే మరిచారు. ఆదాయపన్ను పరిమితి పెంపు రూ.7 లక్షల వరకు మినహాయింపు ఇస్తూనే రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల ఆదాయం వేతన జీవులకు 5 శాతం పన్నుగా ప్రకటించారు. ఆర్థిక మంత్రి అంకెలగారడీతో ప్రజలను మభ్యపెట్టారు. ఆహార సబ్సిడీని రూ.2.8 లక్షల కోట్ల నుండి రూ.1.97 లక్షల కోట్లకు తగ్గించారు. ఇది ప్రజావ్యతిరేక బడ్జెట్.

తెలంగాణ వంటి రాష్ట్రాలకు ప్రోత్సాహం అందట్లేదు :
మాలోత్ కవిత, మహబూబాబాద్ యంపి



గ్రామీణాభివద్ధి, సాగును కేంద్రం బడ్జెట్ లో నిర్లక్ష్యం చేసిందని.. రూ.45 లక్షల కోట్లలో రూ.15 లక్షల కోట్లు అప్పులు తెస్తున్నారని, అప్పు తెచ్చిన రూ.15 లక్షల కోట్లలో రూ.11 లక్షల కోట్లు వడ్డీలకే పోతున్నాయని అన్నారు. దేశానికి ఆదాయం తెచ్చే తెలంగాణ వంటి రాష్ట్రాలకు ప్రోత్సాహం అందట్లేదని మహబూబాబాద్ యంపి మాలోత్ కవిత ఆవేదన చెందారు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ కేటాయించాలని ఎన్నోసార్లు అడిగామని, బడ్జెట్‌లో కేటాయించలేదని మండిపడ్డారు. ఐటీఐఆర్ ఇస్తే దేశానికి కూడా ఎంతో ప్రయోజనం ఉండేదని వెల్లడించారు. రాష్ట్ర పథకాలను కేంద్రం కాపీ కొడుతోందని ఎంపీ మాలోత్ కవితను ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ గురించి ప్రస్తావనే లేదని యంపి కవిత మండిపడ్డారు. చేనేత రంగానికి కేంద్రం ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వట్లేదని విమర్శించారు. టెక్స్‌టైల్ పార్క్‌కు నిధులు ఇస్తారనుకుంటే.. నిరాశే ఎదురైందని తెలిపారు. విద్య, ఆరోగ్యానికి నిధులు కోత కోశారని యంపి మాలోత్ కవిత ఆవేదన చెందారు.

శిథిల బడులకు ఆధునిక హంగులతో మహర్దశ

● ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అధునాతన సదుపాయాల పాఠశాలలు బడి పిల్లల బంగారు భవితకు పునాదులు వేస్తాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన బస్తి-మనబడి (మనఊరు-మనబడి) కార్యక్రమం కింద హనుమకొండలోని లష్కర్ బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 50 లక్షల నిధులతో నిర్మించిన మౌలిక వసతుల అభివద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభం అనంతరం ఆయన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన బస్తీ-మన బడి కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. నిన్నమొన్నటి దాకా శిథిలావస్థలో కునారిల్లిన పాఠశాలలు సైతం నేడు అధునాతన హంగులతో కొత్త సొగబులను సంతరించుకుంటున్నాయని చీఫ్ విప్ అన్నారు.అద్భుతంగా భవనాలకు మరమ్మతులు మరియు రంగులు, కిచెన్ షెడ్స్, అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్లు మొదలగు వసతుల నిర్మాణం, మంచి లైటింగ్, సరిపడా ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డులు, డిజిటల్ తరగతులు, పచ్చని పరిసరాలు, పరిశుభ్రమైన తాగునీరు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, విద్యుత్ కోసం సోలార్ ప్యానల్స్ ఇలా అనేక సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నేడు పాఠశాలలు పంచిపెడుతున్నాయని ఆయన అన్నారు.పిల్లల చదువులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో సరికొత్త భరోసాను అందిస్తున్నాయని అసలు సిసలు సరస్వతీ నిలయాలుగా రూపుదిద్దుకుంటున్నాయని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు.మన ఊరు -మన బడి ఎ మన బస్తి -మన బడి " కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 7290 కోట్ల రూపాయలతో దశలవారీగా 12 రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టి అందులో కొన్ని పాఠశాలను పూర్తి చేసి నేడు నాకు అత్యంత ఇష్టమైన ప్రాక్టీసింగ్ పాఠశాలను అందులో భాగంగా ప్రారంభించుకోవడం జరిగిందని వినయ భాస్కర్ అన్నారు.మన బస్తి - మన బడి " కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 25 పాఠశాలను 17 కోట్ల రూపాయలతో ఆధునికరించడం,మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వెలవెలబోయిన సర్కార్ పాఠశాలలు నేడు అడ్మిషన్స్ పూర్తయ్యాయి అనే బోర్డులు పెటుకునే రోజుకు వచ్చాయంటే దాని వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉక్కు సంకల్పమే కారణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈఓ అబ్దుల్ హై,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

నవతెలంగాణ-ఖానాపురం

ఎఫ్ఓఎఫ్ఆర్ చట్టంలో చూపిన నిబంధనలకు లోబడి పోడు భూముల పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేసేందుకు ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ.గోపి అధికారులను ఆదేశించారు. బుధవారం పోడు భూముల, అటవీ సంరక్షణపై జిల్లా స్థాయిలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి గోపి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఓఎఫ్ఆర్ కమిటీ సభ్యులతో పాటు మండల ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పోడు భూముల సమస్య ఉన్న నాలుగు మండలాల నుండి మొత్తం 7711 మంది పట్టాపాస్ పుస్తకాల కొరకు దరఖాస్తు చేసుకోగా గ్రామ, డివిజనల్ స్థాయిలో 1471 దరఖాస్తులు అనేక కారణాల చేత తిరస్కరణకు గురికాగా మిగిలిన దరఖాస్తులన్నీ అర్హత సాధించి ఉన్నతస్థాయి కమిటీకి పంపించబడ్డాయని పేర్కొన్నారు. మరో వారం పది రోజుల్లో పట్టాదార్ పాస్‌పుస్తకాలు ప్రింట్ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొత్తం 3486 ఎకరాల పోడు భూమికి 58 గ్రామాల నుండి ఆర్‌వోఎఫ్ఆర్ దరఖాస్తులు అందగా అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 23వ తేదీ కంటే ముందు ఖాస్తులో ఉన్న వారినే హక్కుదారులుగా గుర్తించడం జరుగుతుందని నిర్ణీత సంవత్సరం తరువాత కొత్తగా పోడు భూమి కొరకు వెవరు చెట్లను నరికినా ఆ సాగుదారులను అనర్హులుగా గుర్తించామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రోత్సాహంతో నియోజకవర్గం మొత్తం 7,711 మంది పట్టా పాస్ బుక్కుల కొరకు దరఖాస్తు చేసుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామ, డివిజనల్ స్థాయిలో



1,471 ధరాఖాస్తులు వివిధ కారణాల చేత తిరస్కరించబడ్డాయని,అర్హత కలిగిన దరఖాస్తులన్నీ ఉన్నతస్థాయి కమిటీకి జారీ చేశామని తెలిపారు. రానున్న పది రోజులలో పోడు భూముల పట్టా పాస్ బుక్కులు ప్రింట్ చేయబడుతున్నట్లుగా జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఖానాపురం మండల ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు జిల్లా కలెక్టర్ సమక్షంలో మండలంలో మొత్తం 9 గ్రామాలకు చెందిన రైతులు ఎన్నో ఏండ్లగా పోడు భూములు సాగు చేసుకుంటూ కాస్తులు ఉన్నారని, రైతులకు చెందిన సొంత భూమి వక్ఫ్ బోర్డుకు చెందిన భూమని చెప్పి, సదరు బోర్డునుండి నోటీసులు వచ్చాయని, గత 50 ఏండ్ల ముందు నుండే రైతులు పోడు భూములను సాగు చేసుకుంటున్నారని, పోడు భూముల రైతుల హక్కులను గుర్తించి అర్హత గల పోడు భూముల రైతులకు పట్టా పాస్ బుక్కులను అందించాలని కోరారు. ఎంపీపీ వెంట బత్తిని స్వప్న శ్రీనివాస్, గుగులోతు కిషన్, బాలకిషన్ ఉన్నారు.

సమ్మక్క సారలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని సినిమా టాకీస్ ప్రాంతంలో శ్రీ సమ్మక్క సారలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహించిన పూజారి వేల్తే ప్రవీణ్ కుమార్ దంపతులు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాల్గొని ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. సమ్మక్క-సారలమ్మ దర్శనార్థం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం ఊరేగింపుగా బయలుదేరి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎం పీటీసీ జన్ను జయరావు, గ్రామ పెద్ద లు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







పలకరింపులు.. ప్రారంభోత్సవాలతో సాగిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటన

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం మండల పరిధిలోని 13 గ్రామాలలో జరిగిన పర్యటనలో విద్యార్థులను పలకరిస్తూ అభివద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ రోజంతా పర్యటించారు. కాట్రపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి వెళ్తుండగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠశాల ముగియడంతో తిరిగి ఇండ్లకు వెళ్తుండగా వారిని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆప్యాయంగా పలకరించి ఎలా చదువుతున్నారని కుశల ప్రశ్నలు వేశారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు.

జీపీ కార్మికురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారంషరీఫ్‌లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగి పసునూరి సావిత్రి మృతి పట్ల స్థానికులు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రేమ్ చంద్,రాగి వెంకటేశ్వర్లు,రాగి దయాకర్, బానోత్‌కిషన్, చెదలు దర్గయ్య లు బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు.

భీష్మ ఏకాదశికి జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

భీష్మ ఏకాదశి సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినామని చంద్రగిరి నరసింహస్వామి తెలిపారు. బుధవారం హనుమకొండ మచిలీబజార్‌లో భీష్మ ఏకాదశి సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు చంద్రగిరి నరసింహస్వామి అధ్యక్షతన జెండావిష్కరణ చేసి భీష్మ పితామహుడికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాల గడువు పొడిగింపు

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఇన్స్టిట్యూట్స్ అడ్మిషన్ల గడవును ఈ నెల15 వరకు పొడిగించినట్లు హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. జిల్లాలోని నాలుగు ఇ.మీ పాఠశాల, కళాశాల 2023-24 విద్యా సంవత్సరమునకు 5వ, 6వ,7వ,8వతరగతి విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 15వరకు ఉంటుందన్నారు. పాఠశాలల, ఇంటర్మీడియేట్ లో కళాశాలల యందు చేరగోరు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవలసినదిగా కోరారు.

చెత్తను వేరు చేద్దాం : ప్రేరణ ఫౌండేషన్



నవతెలంగాణ-హన్మకొండ

నగరవాసులు వాడిపడ వేసిన తడి,పొడిచెత్తను వేరుచేసి పునర్వినియో గించుకుందామని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రయోగాత్మకంగా హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న కూరగాయల మార్కెట్లో మిగిలిపోయిన కూరగాయలు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయటానికి మార్కెట్లో కూరగాయలు అమ్మేవారికిఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, జవాన్ సదానందం, మార్కెట్ ప్రతినిధి మొగిలి ప్రయో గాత్మకంగా ప్రత్యక్షంగా ఈ చెత్తను ఏ విధంగా వేరు చేయాలో ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెండ్లి ఉపేం దర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇక్కడ వర్మి కంపోస్టు బెడ్లను రూపొందించడానికి, నిర్వహణ చేయటానికి వాలంటీర్లను ఏర్పాటు చేశారు.

'మున్నూరు కాపు' క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ జిల్లా మున్నూరు కాపుసంఘం క్యాలెండర్‌ను బుధవారం హన్మకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్నూరు కాపుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని వారికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య వరంగల్ పశ్చిమ కో-ఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, మాడిశెట్టి శివశంకర్, పెరికారి శ్రీధర్, మందాటి మనోజ్, కందుల సృజన్,పూజారి సత్యనారాయణ, తోట నవీన్, మాడిశెట్టి వరుణ్, రాజ్‌కుమార్, మున్నూరు కాపు జిల్లా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి రహదారిని పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి ఆత్మకూరు వెళ్లే రోడ్డు అసంపూర్తిగా నిలిచిన రోడ్డును, 34 ఫీట్లతో వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ఆయన మెమోరాండం అందజేశారు. శాయంపేటలో రోడ్డు పనులు నిలిపివేయడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపైనే నీటి ప్రవాహం జరుగుతుండడంతో దోమలు ప్రబలి, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నట్లు తెలిపారు. రోడ్డునిర్మాణం కోసం గ్రామస్తులు స్వచ్ఛందంగా ఇండ్లు కూలగొట్టుకున్నారని, అయినప్పటికీ రోడ్డునిర్మాణం పూర్తి కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పూర్తి చేయాలని కోరారు.

'ఆకునూరి' అరెస్టు సరికాదు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేల్, తెలంగాణ దళిత ఐక్య విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గహాలు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వం అర్హులకు ఇండ్లను ఇవ్వకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ త్వరగా అర్హులైన ప్రజలకు ఇండ్లు అందించాలని అన్నందుకు ఆకునూరి మురళీ మాజీ ఐఏఎస్ అధికారి అరెస్టు చేయడం బాధాకరమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎదిరించి, పోరాడి, కొట్లాడి, ప్రశ్నించి తెచ్చుకున్న ఈతెలంగాణలో ప్రశ్నించే గొంతుకను అణచివేయాలి అనుకోవడం ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం, ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే హక్కు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచాడు. ప్రశ్నించే గొంతుకలను అణిచి వేయాలనుకోవడం ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలనుకోవడమే అవుతుందని అన్నారు. ఇకమీదట దళిత అధికారులను, నాయకులను ఇబ్బందులకు గురి చేస్తే పతనం తప్పదని హెచ్చరించారు.

కన్నుల పండుగగా చెన్నకేశవస్వామి కళ్యాణం



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మణాచార్య దేశికుల సహిత శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. నీరుకుళ్ళ,పెంచికలపేట, కేశవపురం గ్రామాల భక్తుల ఆరాధ్య దైవం కోరినకోరికలు తీర్చే చెన్న కేశవస్వామికి మాఘశుద్ధ ఏకాదశి అనగా భీష్మఏకాదశి రోజున ఆలయ అర్చకు లు వద్దెవరం వేణుగోపాలస్వామి, గోపి ఆచార్యులు కల్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ అనంతరం లక్కర్సు రాజశేఖర్ విజయ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానమును బిజెపి హన్మకొండ అధ్యక్షురాలు రావు పద్మ,రాష్ట్ర హౌజింగ్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ కడారి రఘునాథ రావు ప్రారం భించారు.

ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ జలగం భీమారావు రావు, నీరుకుల్ల గ్రామ సర్పంచ్ అర్షం బలరాం,నీరుకుల్ల ఎంపీటీసీ వరుణ్ గాంధీ, పెంచికలపేట సర్పంచ్ కోరే లలితా రమేష్,చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు, జిల్లా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మానగాని శంకర్, రిపోర్టర్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, అంకతి రాజుకుమార్,లొల్లాటిరాజు,ఎన్నపురెడ్డి రాజిరెడ్డి,దగ్గు సమ్మా రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. పర్వతగిరి మండలానికి సంబంధించి పర్వతగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం పర్వతగిరి మండల అభివృద్ధి పనులపై వివిధశాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని అలాగే అభివృద్ధి పనులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పర్వతగిరి మండలంలోని ప్రతీ గ్రామంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల అభివద్ధి విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను ఆదర్శ మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా కషి చేయాలనీ పిలుపునిచ్చారు.

అనంతరం ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, పార్టీ బలోపేతానికి ప్రతీకార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జడ్పిటీసి బానోతు సింగులాల్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ అనుబంధ సంఘాలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంతం...కాంగ్రెస్ పార్టీ పంతం

గీసుగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీల ఫోరం



నవతెలంగాణ-గీసుగొండ(ఆత్మకూర్)

అవినీతి అక్రమాలలో కూడుకపోయిన బిఆర్ఎస్ పార్టీ అంతమే..కాంగ్రెస్ పార్టీ పంతంగా పెట్టుకొని పని చేస్తామని గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, వాంకుడోతు మణిగోపాల్, కాయిత బిక్షపతి, దౌడు కోమల భరత్ అన్నారు. బుధవారం హన్మకొండలోని కాంగ్రెస్ పరకాల ఇంచార్జి ఇనగాల నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కేవలం ఎమ్మెల్యే కాంట్రాక్టుల కోసమే రోడ్లు వేశారు తప్ప అభివృద్ధిలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి బినామీ పేర్లతో కోట్లాది రూపాయల పనులు నాసిరకంగా చేసి భారీగా బిల్లులు తీసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పతనం మొదలైందన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచకుండా భూకబ్జాలకు అధికార పార్టీ నేతలే పాల్పడ్డ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రోజురోజుకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి అనుచరుల దాడులు దౌర్జన్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయని రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గీసుగొండ కాంగ్రెస్‌పార్టీకి కంచుకోట అని ఇప్పటికే నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల అమ్ముడుపోతున్న నాయకుల కబ్జాలపైప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయాన్నీ కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటి ఇంటికి తీ సుకుపోయి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీతోనే అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి హామీలు ఇవ్వడం మోసంచేయడమే వారి నై జంగా పెట్టుకున్నారని వారు విమర్శించారు.

ఉచిత కరెంటు, రైతులకు ఏకకాలంలోనే రుణాలను మాఫీచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు దళిత బంధు ఇస్తామని హామీలతో మోసం చేయడం తప్ప ఆచరణలో కార్యరూపం తల్పడంలేదన్నారు. పరకాల నియోజకవర్గంలో ఎంతమంది దళితులకు దళిత బంధు పథకం ఇచ్చారో శ్వేతా పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, వంచనగిరి ఎంపీటీసీ సారంగం, జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి,మండలయూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, గ్రామ అధ్యక్షులు దౌడు ప్రవీణ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-కాశిబుగ్గ

మనబస్తీ మనబడి కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 15వ డివిజన్ మొగిలిచెర్ల ఎంపీపీఎస్ మనబస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.22.25 లక్షలతో చేపట్టిన కాంపౌండ్‌వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ తదితర అభివద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా వరంగల్ జిల్లాలో 26, హనుమకొండ జిల్లాలో 28 పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులకు దశలవారీగా డిజిటల్ విద్య విధానాన్ని ప్రవేశపెట్టి, వారి అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకే మౌలిక వసతుల ఏర్పాటుకై ఈపథకం రూపొందించామన్నారు. గత పాలకులు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారన్నారు. విద్యార్థుల సంఖ్యపెంపుకు ఉపాధ్యాయులు కషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స, డీఈవో వాసంతి, స్థానిక కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్, 16,17వ డివిజన్ కార్పొరేటర్లు సుంకరి మనిషా శివ, గద్దె బాబు, గీసుకొండ జడ్పిటిసి పోలీస్ ధర్మారావు, సెక్టోరియల్ అధికారి సుధీర్ బాబు, సొసైటీ చైర్మన్ దొంగల రమేష్ వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, విద్య కమిటీ చైర్మన్ దండ్రె అశోక్, గ్రామ విద్యాభివద్ధి కమిటీ చైర్మన్ మద్దెల నర్సింగరావు,అధికారులు మురళీధర్, శారద, శంకరయ్య, సత్యనారాయణ, స్వరూప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో రైతులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-సంగెం

విద్యుత్ కోతలకు నిరసనగా బుధవారం మండలంలోని కాపుల కనుపర్తి సబ్‌స్టేషన్ వద్ద గవిచర్ల ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, టీపీసీసీ కో-ఆర్డినేటర్ బొమ్మ నపల్లి అశోక్‌రెడ్డి కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్జంటి పార్వతమ్మ హాజరై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం పది రోజుల నుండి కరెంటు గంటకోసారి పోతుండడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఒకపక్క యాసంగి ఎకరాల కొద్దీ మొక్కజొన్న వరి విస్తరించడం జరిగిందన్నారు. పంట చేతికందేసమయంలో కరెంటు కోతలతో ఈ పంటలు పూర్తిగా పాడవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు అధికారుల దగ్గరికి వెళ్లి అడుగుతే మేము ఏది చెప్తే అదే నిర్ణయం అన్నట్టు వ్యవహరిస్తున్నారు ఇదే విధంగా కరెంటు కోతలు జరుగుతే పంటలు పూర్తిగా ఎండిపోయే అవకాశం ఉంది కాబట్టి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలేతప్ప రైతులకు మేలు జరిగిందేది లేదని ఇకనైనా రైతులపక్షాన ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మడత కేశవులు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజకుమార్, మండల కార్యదర్శి భాషాపాక సదానందం, మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్, గవిచర్ల గ్రామ పార్టీఅధ్యక్షులు బాసిపాక యాకుబు, నాయకులు నవీన్‌రెడ్డి, బట్టిమేకల ఐలయ్య, సీనియర్ నాయకులు రాధాకష్ణ గోలి రవీందర్ పూనూరి సతీష్, ఎండి.మౌలాన,పాక శీను గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి చొరవ చూపాలి : ఐఎఫ్‌టీయూ



నవతెలంగాణ-వరంగల్

భవన, ఇతర నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సంక్షేమ అభివద్ధిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని ఐఎఫ్‌టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భవన, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పరిపాలన అధికారి శ్రీకాంత్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకుల ధరల వలన కార్మిక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాద వశాత్తూ మరణిస్తే రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలని అన్నారు. పనిచేస్తున్న క్రమంలో శాశ్వత అంగవైకల్యం కలిగితే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పెండ్లి, ప్రసవాలకు రూ. 30 వేల నుండి రూ.1లక్ష వరకు పెంచాలని, 60 ఏళ్ల దాటిన కార్మికులకు నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు.ఇల్లు లేని కార్మికుల కుటుంబాలకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని, స్థలాలు ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు మోటార్ సైకిల్ అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు వరంగల్ జిల్లా నాయకులు అడ్డూరి రాజు, మైదం పాణి,సాబిరికాని మోహన్, ఎస్ విద్యాసాగర్, గాడి పెళ్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు దారిదోపిడీ దొంగల అరెస్ట్ : ద్విచక్ర వాహనం,రూ.25వేలు స్వాధీనం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆటోకోసం ఎదురుచూస్తున్న వ్యక్తిపై దాడిచేసి అతని నుండి నగదు లాకెళ్లిన ముగ్గురు వ్యక్తులను బుధవారం ఇంతేజార్ గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇంతేజార్ గంజ్ సీఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ బస్టాండ్ సమీపంలో గత శనివారం తెల్లవారుజామున గాద సాయితేజ అనే వ్యక్తి ఆటో కోసం ఎదురు చూస్తుండగా కరీమాబాద్ బీరన్నకుంట ప్రాంతానికి చెందిన షేక్ సోయల్, శివనగర్ కు చెందిన జంజాల కార్తీక్, షేక్ ఖాజా అనే ముగ్గురు వ్యక్తులు సాయితేజపై దాడి చేసి అతని వద్ద నుండి రూ.9వేలు లాకెళ్ళారు. సాయితేజ నుండి ఫిర్యాదు అందుకున్న ఇంతేజార్ గంజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా తమ వద్ద ఉన్న సీసీటీవీ కెమెరాల ఆధారాలు, సాంకేతికతను ఉపయోగించుకొని నిందితులను గుర్తించి బుధవారం అరెస్టు చేశారు. నిందితుల నుండి రూ 2వేలు నగదు, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు అనంతరం ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించారు. కాగా నేరస్తులను పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిఐ మల్లేష్ ఎస్ఐలు నాగరాజు, శివకుమార్ కానిస్టేబుల్స్ శివ, ఉపేందర్, ఏఏఓ సల్మాన్ లను వరంగల్ ఏసిపి గిరి కుమార్ అభినందించారు.

మార్కెట్ కమిటీ పదవీకాలం పొడగింపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గ పదవి కాలాన్ని మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బుధవారం మార్కెట్ ప్రధాన కార్యాలయం వద్ద దిడ్డి కుమారస్వామి వర్గీయులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. 2021, ఆగస్టు 19న వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా దిడ్డి భాగ్యలక్ష్మి తో పాటు మరో 14 మందితో కొత్త పాలకవర్గం కొలువుదీరింది. వీరి పదవి కాలం 2022 ఆగస్టు 18న ముగిసింది. నాటినుండి నేటి వరకు అంటే దాదాపు 5నెలల 12 రోజుల పాటు పాలకవర్గం లేనందువల్ల రైతులు ఉద్యోగులు వ్యాపారులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం పాత పాలకవర్గాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం పాలకవర్గం కేవలం 18 రోజులు మాత్రమే పదవిలో కొనసాగనుంది. అయితే 18 రోజుల తర్వాత మరో ఆరు నెలల పాటు ప్రస్తుత పాలకవర్గాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందని దిడ్డి వర్గీయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జీఎంపీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో బుధవారం గొర్రెలమేకల పెంపకదారుల సంఘం మండల అధ్యక్షులు పిడుగు దయాకర్ ఆధ్వర్యంలో మజ్జిగ జైపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు, మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ ఈ క్యాలెండర్ గొర్రెలకు వచ్చే వ్యాధులు సీజన్ వారిగా క్యాలెండర్ పై ముద్రించడం జరిగింది.గొర్రెల మేకల పెంపకం దారులకు, యాదవ కులస్తులకు ఈ క్యాలెండర్ చాలా ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తపరిచారు. తుమ్మ చెట్లను కాపాడుకోవాలని తెలియజేశారు. యాదవ కులస్తులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు రాజారపురాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చిగుర్ల చేరాలు,మండల ఉపాధ్యక్షుడు ముడిక కుమారస్వామి, సహకార్యదర్శి బొమ్మ కంటి యాకయ్య, సర్పంచ్ కుమారస్వామి, వెటర్నరీ డాక్టర్ సంజీవయ్య,ఉడుతయాకయ్య, బొల్లెపల్లి పరమేష్ పాల్గొన్నారు.

కంటి వెలుగు నిరుపేదలకు వరం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడుత చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని స్థానిక సర్పంచ్ గజ్జెల లావణ్యరాజు అన్నారు. మండలంలోని రాజుపల్లిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆమెపాల్గొని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకొని ఉచిత కళ్లద్దాలు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర ఉమా రఘుసింగ్, పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కర్‌రావుపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ పరిధిలోని దస్‌మెట్టు గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న స్థానికుడు తక్కళ్ళపెల్లి భాస్కర్‌రావుపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు తొర్రి పద్మ మండల కేంద్రంలో తహశీల్దార్ కోమి అజ్మీరాకు బుధవారం ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు చెరువుకు ఆనుకొని ఉన్న సాకరి బోర్డు చుట్టూ పెద్ద పెద్ద హిటాచి మిషన్లతో ఎటువంటి అనుమతులు లేకుండా స్థానిక టిఆర్ఎస్ లీడర్ తక్కల్లపల్లి భాస్కరరావు అనే వ్యక్తి మట్టిని తవ్వి తన సొంత స్థలంలో డంపింగ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. పెద్ద పెద్ద గుంతలు తీశారని వాటి వల్ల ఎంతో ప్ర మాదం పొంచిఉందని ఆమె వాపోయారు. స్థానిక రెవెన్యూ అధికారులకు రెం డురోజులుగా చెప్పుతున్నప్పటికి ఎవరు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రెవిన్యూ అధికారులకు ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని చెప్పుకుంటూ కాలయా పన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ త్రవ్వకాలు చేస్తున్న వ్యక్తిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లును చెల్లించాలి


వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు




నవతెలంగాణ-ధర్మసాగర్

గత నాలుగు నెలలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. మండలంలోని ముప్పారం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడం సరికాదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు పనిచేసిన వారి వేతనాలు వారికి ఇవ్వకపోవడం పాలకుల అసమర్ధతకు అద్దం పడుతుందన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దశలవారుగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోవంశి, రాకేష్, సతమ్మ,స్వరూప, తిరుమల, రాజకుమార్, రమేష్, లింగయ్య,చంద్రయ్య, సరోజ, మౌనిక, లక్ష్మి, రజిత, తదితరులు పాల్గొన్నారు.







కురుమ సంఘం భవనానికి ఐదు లక్షలు మంజూరు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామానికి నూతన కురుమ సంఘం భవన నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరుతూ నేలపోగుల గ్రామ కురుమ సంఘం బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మండల కురుమ సంఘం అధ్యక్షులు బండ చంద్రమౌళి ఆధ్వర్యంలో కలిసి ఎస్టిమేషన్ కాపీ ఇవ్వగా వెంటనే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్ల భూపాల్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదరిపల్లి విజయభాస్కర్, బొరిగే మదార్ నర్సింలు, నేలపోగుల గ్రామ కురుమ సంఘము నుండి ఐలే ఐలయ్య, నోముల ప్రభాకర్, వీరస్వామి, పెద్దాపురం ఏమిటి సోమయ్య సాయి, మల్లయ్య, జాయా బిచ్చయ్య, వట్టిపల్లి మల్లయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి కేసీఆర్ అధిక ప్రాధాన్యత



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయిస్తున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మానుకోటలో మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు 30లక్షల రూపాయల విలువ గల చెక్కులను మంత్రి సత్యవతిరాథోడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసాను కల్పిస్తున్నదని, పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని స్పష్టం చేశారు.



అధికారులు సక్రమంగా పని చేయాలి

పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలి - ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-దంతాలపల్లి

ఆఫీసర్లు సక్రమంగా పని చేయాలని మండల కేంద్రంలోన్ని పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ ఓలాద్రి ఉమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనరల్ బాడీ మీటింగ్‌కు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పంట కాలువల ద్వారా ప్రతి చెరువు కుంటలు నింపాలని చెరువులు, కుంటలు ఎండిపోతే రైతులు ఇబ్బందులు పడతారని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు మోటివేషన్ చేయాలన్నారు. పెద్దముప్పారం చెరువులో నీటికోసం 10లక్షలు పెట్టినట్లు కనీసం కెనాల్ గండ్లు పడితే పూడ్చే నాథుడే కరువైనట్లు చెరువులకు నీళ్లు తీసుకు రాకపోతే ఇబ్బందులు పడేది తామేనని జడ్పీ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో కరెంట్ సమస్యలు ఉన్నాయని, రైతుల ధాన్యం కొనుగోలు డబ్బులు ఇంకా పడలేదని, గతంలో ట్రాన్స్ పోర్టు పైసలు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు దాట్ల ఎంపీటీసీ సతీష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ సంపెట రాము, తహసీల్దార్ శివాని, ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.


ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు మెరుపు సమ్మె



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో హైర్ బస్సుల డ్రైవర్ల మెరుపు సమ్మె ప్రారంభించినట్లు సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న తెలిపారు. బుధవారం ఉదయం నుండి ప్రారంభమైన సమ్మె మూలంగా ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోయాయి. డ్రైవర్లు అధికారులకు వ్యతిరేకంగా నియదాలు చేశారు. సమ్మెకు సిఐటియు మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడారు. సమ్మెతో పల్లె వెలుగుతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే అద్దె బస్సులన్నీ ఎక్కడికక్కడా నిలిచిపోయాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి మహబూబాబాద్‌కు వచ్చేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. విద్యార్థులు కూడా సకాలంలో స్కూళ్లకు చేరుకునే పరిస్థితి లేదన్నారు. నామ మాత్రపు వేతనాలతోపాటు వేధింపులు కూడా తీవ్రమయ్యాయని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. డ్రైవర్లకు వేతనాలు పెంచడంతోపాటు ఆర్టీసీ అధికారుల చూపుతున్న వివక్షను విడనాడాలని డిమాండ్ చేశారు.హెయిర్ బస్ ఓనర్లు డ్రైవర్లతో చర్చించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నాగన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చందు శ్రావణ్ రవీందర్ వెంకటేష్, మహేందర్, శ్రీశైలం, ఐలయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల దొరవారి తిమ్మాపూర్ సందర్శన



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత మట్టేవాడ గ్రామపంచాయతీలోని దొరవారి తిమ్మాపురం ఏజెన్సీ గ్రామాన్ని బుధవారం సందర్శించారు. ఇటీవల వివిధ శాఖల అధికారుల యంత్రాంగం గ్రామాన్ని ఖాళీ చేయించాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. గ్రామాన్ని సందర్శించిన కాంగ్రెస్ మండల పార్టీకి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ రెవిన్యూ, అటవీ శాఖ, వివిధ శాఖల అధికారులు అభ్యంతరంగా, అత్యవసరంగా కాళీ చేయమనడం భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. 200 సంవత్సరాల పూర్వం నుండి జీవనం కొనసాగిస్తున్న గిరిజనులకు మా తాతల ముత్తాతల తరాల నుండి ఇక్కడనే మౌలిక వసతులు రోడ్డు సౌకర్యం కల్పించవలసిన అధికారులు గ్రామానికి వెళ్లి ఖాళీ చేయమనడం ఏమిటని ప్రశ్నించారు. దొరవారి తిమ్మాపురం గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గిరిజనులకు హామీ ఇచ్చారు. దొరవారి తిమ్మాపూర్ గిరిజనుల సమస్యలను రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువెళ్లి గ్రామాన్ని తరలించకుండా ప్రయత్నాలు చేస్తామని అన్నారు. ఈ సందర్శనలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది, అమరేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుడిగే సతీష్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు యాకాంబ్రం, బీసీసెల్ మండల అధ్యక్షుడు ముత్యం రవి, టౌన్‌వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీనివాస్ లు తదితరులు ఉన్నారు.

రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా వేధింపులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు ఖరీఫ్,రబీ పంటల కోసం ఇస్తున్న రైతు బంధు నిధులను ఇవ్వకుండా పంట రుణాల ఖాతాలో జమ చేసుకుంటూ బ్యాంకు మేనేజర్ రైతులను వేదిస్తున్నారని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి బోడ శ్రీను బుదవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వం రైతు బంధు పథకం డబ్బులు పెట్టుబడి సాయంగా రైతుకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో ఇస్తుంటే క్రాప్‌లోన్ భాకీలు, మహిళా పొదుపు సంఘాల బాకీలున్నాయంటూ రైతులకు వారి కుటుంబాలను వేదిస్తున్నాడని ఆరోపించారు. కష్టాలు నష్టాల్లో ఉన్న సన్న చిన్నకారు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రైతుబంధు పేరుతో డబ్బులు వారిఖాతాల్లో వేస్తుంటే ఆ ఖాతాలను హెూల్డులో పెట్టి డ్రాచేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని క్రాప్‌లోను, మహిళా పొదుపు సంఘాలలో ఉన్న భాకీలను కడితేనే ఇస్తానంటూ బ్యాంకు మేనేజర్ రైతులకు ఇబ్బందులు పెడుతున్నాడని బోడ శ్రీను ఆరోపించారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న మల్లూరు బ్యాంకు మేనేజర్ పై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ వినయ్ భగత్‌ను వివరణ కోరగా ఖాతాదారులు 2017-18 సంవత్సరాల నుండి క్రాప్లోన్లు తీసుకొని కిస్తీలు చెల్లించకపోగా రెనివల్ కూడా చేయించడంలేదన్నారు. ఈ విషయంలో పలు మార్లు నోటీసులు పంపినా సమాధానం ఇవ్వడంలేదని క్రాప్లోన్ రెనివల్ చేయడం కోసమే మొండి బకాయిల ఖాతాదారుల ఖాతాలను హెూల్డ్‌లో పెట్టామని అన్నారు. క్రాప్‌లోన్ రెనివల్ చేయకుండా మొండి బకాయిలున్న రైతులు రెనివల్ చేసుకుంటే 7 శాతం వడ్డీ పడతుందని చేయకుండా ఉంటే 14 శాతం వడ్డీ పడుతుందని రైతులకు చెప్పినా స్పందించడంలేదన్నారు. మొండి బకాయిల రెనివల్ కోసమే ఎన్పీఏ ఖాతాలను హెూల్డ్‌లో పెట్టినట్లు తెలిపారు. రైతుబంధు డబ్బులు ఆపడంలేదని మేనేజర్ తెలిపారు.

గొడుగుల పంపిణీ



నవతెలంగాణ-బచ్చన్నపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో జీటి కోఆర్డినేటర్ ఆర్థిక సహాయంతో చిరు వ్యాపారస్తులకు బుధవారం గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రెడ్డి మల్లవరం, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, పూర్వరీజియన్ ఛైర్మన్ జిల్లా రాజేశ్వర్ జోనల్ ఛైర్పర్సన్ జీఈటీ కో-ఆర్డినేటర్ నరహరి సుధాకర్ రెడ్డి, బోడకుంటి మల్లయ్య, చార్టర్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ రామిని మదన్ మోహన్, గట్టు మల్లేశం, బేజాడి సిద్దులు నిమ్మలింగారెడ్డి, 1000 పిల్లర్స్ క్లబ్ సభ్యులు కుందే రాజకుమార్, త్రిపురోజు రవికుమార్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు

ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, హరిప్రియా





నవతెలంగాణ-గూడూరు

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం తీగలవేణి గ్రామంలో పిఎస్, జడ్పీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో మధ్యతరగతి ప్రజలు పిల్లలకు కూడా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యను పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని విడతలవారీగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుజాత మోతిలాల్ తీగలలేని ఎంపీటీసీ వెన్ వాసు దేవారెడ్డి, తీగలవేణి సర్పంచ్ వేం శైలజమోహన్ రెడ్డి, గూడూరు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,తాసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, ఎంఈఓ శ్రీదేవి, పంచాయతీరాజ్ డిఇ రాజలింగం, ఏఈ యశ్వంత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రారంభోత్సవం...

గార్ల : కార్పొరేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలకు పునర్జీవనం పోస్తున్నారని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం చేపట్టిన మండలంలోని పెద్ద కిష్టాపురం ప్రాథమిక పాఠశాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగావత్ కుంతీ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉన్న తరుణంలో సియం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల అభివృద్ధికి నడుంబిగించారన్నారు. మండలంలో 18 పాఠశాలలు ఈ పథకంలో ఎంపిక కాగా పెద్ద కిష్టాపురం, గార్ల ప్రాథమిక పాఠశాలు మోడల్ పాఠశాల లలు 12 రకాల వసతులతో సుందరంగా తీర్చిదిద్దారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోని విధంగా పునర్నిర్మాణం చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి అశోత్ ఫరేంగస్, ఉప సర్పంచ్ శోభ, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, తహశీల్దారు ఈ.రాము, ఎంపిడివో రవీందర్, డిఈ వెంకటరెడ్డి, ఎంఇవో పూల్‌చంద్, ఎంపివో రజిని, పంచాయతీ కార్యదర్శి క్రాంతి, ఎఈ శ్రీనివాస్, సర్పంచ్‌లు ఎ.బన్సీలాల్, బి.మోతీలాల్, డి.సక్రు,పాఠశాల ఛైర్మన్ మోతీలాల్, హెచ్‌యం. యం.శివ, బిఆర్ఎస్ నాయకులు జి.లక్ష్మణ్‌నాయక్, యం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఉద్యమిద్దాం : ఎస్ఎఫ్ఐ





నవతెలంగాణ-జనగామ

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమిద్దమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి పిలుపు నిచ్చారు. స్థానిక ప్రయాసంగాల కార్యాలయంలో బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం దడిగ సందీప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ఎల్ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని మండిపడ్డారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాలలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నా కానీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గురుకులాలలో చాలావరకు ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అవస్థలు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో, సకాలంలో విడుదల చేయలేని పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులు అమరుల త్యాగఫలితంగా తెలంగాణ సాధించుకుంటే ఈ రోజు విద్యార్థులకే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు కూడా వాటి ఊసే లేకుండా పోయిన పరిస్థితి కనబడుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్ బిల్లులు కేవలం 1500 రావడం వలన విద్యార్థులకు కనీస పౌష్టి ఆహారం లేక అనారోగ్య పాలవుతున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటింగ్ చార్జీలు 3000 రూపాయల పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జనగామలో కనీసం రెగ్యులర్ టిడబ్ల్యూడిఓ లేదని వెంటనే ఆ పోస్ట్‌ను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ హాస్టల్లో అద్దె భవనంలో కొనసాగుతున్నాయన్నారు. ఆయా సంక్షేమ శాఖ మంత్రులు పట్టించుకోని శాశ్వత హాస్టల్ భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చాలావరకు ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేని పరిస్థితి కనిపిస్తుందన్నారు. వెంటనే వాటిని ఏర్పాటు చేసి స్కావెంజర్లు నియమించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, జిల్లా నాయకులు యకన్న, తరుణ్, విష్ణు, మనోజ్, వరుణ్ తదితులున్నారు.

రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలి

తొర్రూరు: ఫిబ్రవరి మూడవ తేదీ నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నానిర్వహించి అనంతరం సీనియర్ అసిస్టెంట్ సూరయ్యకు వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం కూడా విద్యారంగానికి నిధులు తగ్గిస్తున్నారని అన్నారు. నిధులు తగ్గడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. దానితో పాటు దాదాపు 4 వేల కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కార్యదర్శి అమీర్, మండల నాయకులు మణి కుమార్, మహెష్, ప్రవీణ్, నవీన్, మునేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల నిరసన





నవతెలంగాణ-మరిపెడ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీతారాంపురంలో భాషా పండిత సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక పోరాట, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యాచరణలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్స్, తెలుగు, హిందీ, ఉర్దూ, వ్యాయామ ఉపాధ్యాయులు తొమ్మిదవ, పదవ తరగతి ఉన్నత తరగతుల బోధనను బహిష్కరిస్తూ వారికి జాబ్ చార్ట్ ద్వారా పనిచేయాల్సిన తరగతులు 6,7,8 అని మాత్రమే తెలియజేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం గ్రేడ్ 2 భాషా పండితులను వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పి ఇప్పటివరకు కూడా అది అమలు చేయకపోవడంతో ప్రభుత్వానికి వారి యొక్క నిరసనను తెలియజేశారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయబద్ధమైన హక్కును పొందడానికి సహకారం అందించాలని ఉపాధ్యాయులు రాజకుమారి వ్యాయామ ఉపాధ్యాయురాలు, తెలుగు భాష ఉపాధ్యాయులు కే.వెంకన్న, ఎం.సురేష్, హిందీ ఉపాధ్యాయులు సఫియా బేగం, ఏ.ఉమాదేవి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్ వారి యొక్క విన్నపాన్ని అందజేశారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

పెద్దవంగర: ప్రభుత్వం భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయులు వెంకన్న, శ్రీనివాస్, షౌకత్ అలీ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్‌కు 9,10 తరగతులకు బోధన నిరాకరణతో పాటుగా పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా భాషా పండితులు, పీఈటీలతో స్కూల్ అసిస్టెంట్ పనులు చేయిస్తూ, అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేసేలా పోస్టులు అప్‌గ్రేడ్ చేస్తూ జీవోలు ఇచ్చినా వాటిపై కోర్టు కేసుల నెపం చూపిస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8 తరగతులకు మాత్రమే విద్యా బోధన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, సదయ్య, విజయ్ కుమార్,శ్రీధర్,సువర్ణ,యాకన్న పాల్గొన్నారు.

మానుకోటలో బొడ్రాయి పున:ప్రతిష్ట

తొలిరోజు శోభాయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమాలను ప్రారంభించారు తొలి రోజు బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సీతామహాలక్ష్మి దంపతులు బొడ్రాయికి పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించారు. ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించే కార్యక్రమాలకు తొలి రోజు అంకురార్పణ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో బొడ్రాయి పున:ప్రతిష్టకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే అక్కడ బొడ్రాయి కార్యక్రమాలు గద్దెలు నిర్మాణం చేశారు. గ్రానైట్‌తో చెక్కించిన బొడ్రాయికి పాలకొడిసే చెక్కతో చేయించిన పోతరాజుకు బుధవారం వేణుగోపాలస్వామి గుడి సమీపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్రేన్ సహాయంతో బొడ్రాయిని ట్రాక్టర్ పైకి ఎక్కించి మానుకోటలో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుంచిశివాలయం ఆర్టీసీ బస్టాండ్ మదర్ తెరిసా సెంటర్ మున్సిపల్ ఆఫీస్ అండర్ బ్రిడ్జి నెహ్రూ సెంటర్ తాసిల్దార్ కార్యాలయ సెంటర్ మీదుగా రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం వరకు శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. పాత బొడ్రాయి జీర్ణోద్ధరణ నిర్వహించనున్నారు. మూడవ తేదీన మధ్యాహ్నం రెండు గంటలు, నాలుగో తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నిరంతరం జలాభిషేకం నిర్వహించనున్నారు.మూడవ తేదీన యాగశాల వద్ద కుంకుమ పూజ నిర్వహించనున్నారు. నాలుగో తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదో తేదీన ఉదయం నాలుగు గంటల 49 నిమిషాలకు బొడ్రాయి ప్రతిష్ట నిర్వహించనున్నారు. ఐదో తేదీన అన్ని కులాల వారు బోనాలు సమర్పించనున్నారు. ఐదో తేదీన ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు బలిముద్దా వేయనున్నారు. ఐదో తేదీన మొత్తం బొడ్రాయి పండుగ నిర్వహించనున్నారు.





సంక్షేమాన్ని మరిచిన పాలకులు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ వ్యాప్తంగా అభివృద్ధికి గుర్తులుగా ఉన్న నిర్మాణాలు చేస్తున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యంలి అన్నారు. తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మహబూబాబాద్‌లోని ఎమ్మార్వో ఆఫీసు నుండి కొరివి బస్టాండ్ వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టరేట్లో ఏవోకు ప్రతినిధి బృందం వినతి పత్రం ఇచ్చారు. జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల క్రితం రూపొందించిన సంక్షేమ పథకాలను పెరిగిన ధరల కనుగుణంగా నేడు పెంచాలని కోరారు. సహజ మరణానికి లక్ష 30 నుండి 5 లక్షలు, ప్రమాద మరణానికి ఆరు లక్షల నుండి పది లక్షలు, పెళ్లి కానుక డెలివరీలకు 30 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలను ఇస్తానని ఇచ్చిన హామీ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల కష్టార్జితం సంక్షేమ నిధి డబ్బులు ఇతర అవసరాలకు వాడటం అన్యాయమన్నారు. కరోనా కాలంలో కార్మికుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలను ఆదుకున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎండి.మౌలానాతో పాటు సాంబయ్య, బలరాం, మురళి, నాగరాజు, వెంకన్న, ఈవైఎల్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



ఖైదీలకు కంటి వెలుగు పరీక్షలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖైదీలకు హక్కులు కల్పించడం బాధ్యత అని అందులో భాగంగానే సబ్ జైల్లో ఖైదీలకు కంటి వెలుగు పరీక్షలు చేపించినట్లు సబ్ జైలు సూపరెంట్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా వైద్యాధికారులు ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కారాగార పర్యవేక్షణాధికారి మల్లెల శ్రీనివాసరావు ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారులు విచారణ ఖైదీలు, జైలు సిబ్బందికి కంటిపరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ఖైదీలు, సిబ్బంది కోసం మహబూబాబాద్ సబ్ జైలులో ఏర్పాటు చేశామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, కళ్ళ ప్రాధాన్యత పై ఖైదీలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఎ.అంబరీష్,డాక్టర్ అబ్దుల్ రవూఫ్, ఎం.కృష్ణ, జైలు అధికారులు పట్టేం భిక్షపతి, బొల్లు నారాయణ, ఇష్తికార్ అహ్మద్ జవాన్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి మంత్రి సత్యవతి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రా థోడ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ టీచర్స్ యూనియన్-2023 డైరీని మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మనఊరు మనబడి కార్యక్రమంలో మొదటి విడత పనులు పూర్తి అయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు బిక్షంగౌడ్, జనరల్ సెక్రెటరీ బి.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ పాల్గొన్నారు.

మార్చి 7 నుండి శ్రీనాగులమ్మ మహాజాతర



నవతెలంగాణ-మంగపేట

ప్రతి ఏటా పాల్గుణ శుద్ధ పౌర్ణమి నుండి ఐదు రోజుల పాటు జరిగే మండలం రాజుపేట(లక్ష్మి నర్సాపురం) శ్రీనాగులమ్మ మహా జాతర మార్చి 7 నుండి నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజింగ్ ట్రస్ట్ ఛైర్మన్, ప్రధాన పూజారి బాడిశ రామ కృష్ణస్వామిజీ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్‌లు బుదవారం తెలిపారు. జాతర నిర్వాహణా కమిటీ, వడ్డెలు, పూజారులు, గ్రామ పెద్దలతో ఆలయంలో సమావేశమైన రామకృష్ణస్వామీజీ నాగులమ్మ జాతర తేదీలను ప్రకటించారు. మార్చి 7 నుండి 11 తారీఖు వరకు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 7న, మండె మెలుగుట,8న యెర్రట్టల గుట్ట నుండి సడాలమ్మ దేవతను ఆలయానికి తెచ్చుట, 9న, శ్రీనాగులమ్మను గండోర్రె గుట్ట నుండి ఆలయానికి తెచ్చుట, అదే రోజు అమ్మవారి కళ్యాణం, లోక కళ్యాణార్థం అగ్ని గుండాలు నిర్వహించుట, 10న అమ్మవారికి భక్తులు మొక్కలు చెల్లించుట, 11న, అమ్మవార్లు వనప్రవేశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొమరం ధనలక్ష్మి, ముయబోయిన శివ, కొమరం గాయత్రి, సోడి శ్రీను, కుర్సం హేమలత, బాడిశ నవీన్, పూజారులు-వడ్డేలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, వీరమ్మ, ఈసం సమ్మక్క, సమ్మక్క, రామూర్తి, శివనాగేశ్వరి, రామదేవి, స్వరూప, భవాని, లక్ష్మి, సుప్రజ, నాగార్జున, వికాస్, రాము, ట్రస్ట్ సభ్యులు, బొడ ప్రవీణ్, శ్రీకాంత్, మహేష్, సంతోష్, ఆదినారాయణ, జై భీమ్ రాంమోహన్ పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-తాడ్వాయి

మినీ మేడారం జాతర సందర్భంగా ములుగు ఎమ్మెల్యే, డాక్టర్ సీతక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారక్క, పగడిద్దిరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీర, సారే, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు సీతక్కకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, ఎస్ఎస్ ఛైర్మన్ పులి సంపత్‌గౌడ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, మాజీ జడ్పీటీసీ బొల్లు విజయదేవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి,సహకార సంఘ మాజీ అధ్యక్షులు పాక సాంబయ్య, జిల్లా నాయకులు అర్రేం లచ్చుపటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, తాండల శ్రీను, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ మిలీనియం చార్టర్ నైట్ వేడుక

నవతెలంగాణ-జనగామ

లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ ఏలికట్టే నరేందర్ అధ్యక్షతన స్థానిక కెమిస్ట్రీ భవన్‌లో మంగళవారం రాత్రి చార్టర్ నైట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విశ్వమానవ సౌభ్రాతత్వాన్ని ప్రభోదించే లయన్స్ సంస్థ సభ్యులు కావడం గర్వకారణ అన్నారు. ప్రత్యేకించి ప్రపంచంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు జరిగినా వెంటనే స్పందించే లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థకు మిలీనియం సభ్యులు తమ వంతు విరాళాలు ఇచ్చి సభ్యత్వాన్ని కలిగి ఉండడం అభినందనీయం అన్నారు. మొదటగా చార్టర్ సభ్యులు, పూర్వ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. పూర్వ జిల్లా గవర్నర్ లయన్ లవకుమార్ రెడ్డి క్లబ్ సభ్యులు చేసిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్‌గా ఏనుగు నర్సిరెడ్డి కో-ఛైర్మెన్ గాగాదె నర్సింహులు వ్యవరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మేడే పూర్ణ చందర్ జిల్లా నాయకులు నాగబండి రవీందర్,అల్లాడి ప్రభాకర్, కొర్రెముల యాదగిరి, శ్రీరామ్, శ్రీనివాస్, కృష్ణ జీవబజాజ్, రీజియన్ ఛైర్మన్‌లు దోర్నాల వెంకటేశ్వర్లు, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర ఆర్య, డాక్టర్ డి.అజిత్ కుమార్, ఎస్.సుధాకర్ రెడ్డి, పి.హరికిషన్ రెడ్డి, ఎం.అశోక్, కర్రే కృష్ణ, కడకంచి మధుసూదన్, జి.బిక్షపతి, రంగరాజు ప్రవీణ్‌కుమార్, యాట వెంకన్న, బైరు వెంకటేశ్వర్లు, బాలరాజు, దాసరి సుమన్, బి.నాగరాజు, బి.బిక్షపతి, గాదె వెంకటేశ్వర్లు, ఉమాకార్ లక్ష్మణ్, జిల్లాశ్రీను వివిధ క్లబ్‌లఅధ్యక్షులు,సభ్యులు పాల్గొన్నారు.




మంత్రి హరీష్ రావుకు వినతి




నవతెలంగాణ-ములుగు/ఏటూరునాగారం ఐటిడిఏ

రాష్ట్రంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఐటీడీఏపేసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు.నాలుగుసంవత్సరాలుగా పేసా ఆకోఆర్డినేటర్లు, మొబిలైజర్ల యొక్క వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వారినీ ఆదుకోవాలని తెలిపారు. పెసా ప్రాంతాలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. రాష్ట్రంలోని ఐటీడీఏ ప్రాంతాల్లో గల పేసా కమిటీలకు ఆర్జెసి పథకం ద్వారా కేంద్రం నుండి 12కోట్లు కేటాయించాలన్నారు. ప్రభుత్వ వాటా 8కోట్లను కూడా అందులో జమ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంత గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న 1278 మందికి మొబిలైజర్లు, కోఆర్డినేటర్లకు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.







చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తహసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిదిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగోన్ని హరిత సుద ర్శన్ గౌడ్, జెడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రమీల, సర్పంచ్ ప్రభుదాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బి రెడ్డి. జార్జి రెడ్డి, డిసిసి డైరెక్టర్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, టీఎస్ సీడ్స్ మాజీ డైరెక్టర్ ఆర్జుల సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజారాం, జిల్లా నాయకులు పోశయ్య గౌడ్, కిష్టయ్య గౌడ్, రామరాజు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

తహసిల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

చల్వాయి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. బుధవారం చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు రైతుల నుండి పలు దరఖాస్తులను తహసిల్దార్ స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం వారి వారి గ్రామాలకి వెళ్లి పరిష్కరించాలన్న లక్ష్యంతో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని అన్నారు. రైతులు తమ పొలం పనులను వదిలిపెట్టి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం వద్దకు తిరగకుండా వారి సౌకర్యార్థం వారి సమీపంలోని పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్, ధరణి ఆపరేటర్ హరి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లల అస్వస్థత

సెంటర్‌ను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని లైన్ తండా గ్రామపంచాయతీలోని అంగన్వాడి సెంటర్లో పిల్లలు అస్వస్థకు సంఘటన చోటు చేసుకుంది అంగన్వాడి సెంటర్‌లో మంగళవారం ముగ్గురు పిల్లలు మాత్రమే హాజరయ్యారు.అంగన్వాడీ టీచర్ గూడూరులో మీటింగ్‌కు హాజరు కాగా ఆయా పర్యవేక్షణలో ఉన్నారు. అదే తండాకు చెందిన భూక్య జశ్వంత్, వాంకుడోత్ శాసిని, జగదీష్ మధ్యాహ్న సమయంలో ఆడుతూ ఆడుతూ గుర్రైనట్లు వెంటనే సమాచారం తెలుసుకున్న పిల్లలు తల్లిదండ్రులు గూడూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జస్వంత్ స్వస్థతకు గురికాగా అతన్ని హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మరో ఇద్దరు పిల్లల్ని తిరిగి ఇంటికి తీసుకువెళ్లారు. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది సమాచారం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ డిడబ్ల్యూ నర్మదా, తాసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, ఎస్సై బి.సతీష్‌లు బుధవారం సెంటర్‌ను పరిశీలించి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. అస్వస్థకు గురి కావడానికి గల కారణాలపై ఆరా తీశారు. జస్వంత్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డిడబ్ల్యూ నర్మదా అన్నారు.

జాతర పనులు ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని మోట్ల తిమ్మాపురం గ్రామంలో బుధవారం పెద్దగట్టు లింగమంతుల జాతర పనులను గ్రామస్తులు ఘనంగా ప్రారంభించుకున్నారు. చప్పుళ్లతో వెళ్లటకు, బేరీలు(డోళ్ళు)లను రామచంద్రాపురం గ్రామ పంచాయతీ యాదవ సంఘానికి సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నదునూరి వెంకన్న (పెద్దగొల్ల), దూదిమెట్ల ఐలయ్య(సారగొల్ల), చిత్తారి మల్లయ్య, చిత్తారి లింగయ్య, బోయిన లింగయ్య, నద్దునూరి లింగయ్య, చిత్తారి వెంకన్న, దూదిమెట్ల లింగస్వామి, పెద్ద బోయిన వంశీ, తొట్టి పెద్ద అశోక్, తొట్టి చిన్న అశోక్, వీరబోయిన కర్రయ్య, తొట్టి పెద్ద కట్టమలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మినీ మేడారం జాతర





నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ జిల్లాలో మేడారంగా ప్రసిద్ధిగాంచిన మండలంలోని చింతల గట్టు వట్టి వాగు మిని జాతర ఘనంగా ప్రారంభించారు ఆదివాసి సంస్కృతితో బుధవారం గుడి శుద్ధి, పూజా కార్యక్రమాలు, గ్రామ ద్వారా స్తంభాలు స్థాపించుట గ్రామ నిర్బంధం నిర్వహించారు. మరో రెండు రోజులపాటు జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి దారం సిద్దు, కారం లక్ష్మయ్య, తాటి సుధాకర్, కమిటీ నిర్వాహక అధ్యక్షులు పెనుక నాగయ్య, కార్యదర్శి వాసం భద్రయ్య, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆశా, అంగన్వాడీల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలి

ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ములుగు



అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్ కు కనీసవేతనాలు అమలు చేయాలనీ, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లను అసెంబ్లీలో మాట్లాడాలని ములుగు ఎమ్మెల్యే దనసరి (అనసూయ) సీతక్కకు సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సంయుక్తముగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశా వర్కర్‌లకు పారితోషికాలు ఇచ్చే పద్ధతి రద్దు చేసి ఆంధ్రప్రదేశ్‌లో 10,000 ఫిక్స్ వేతనం ఈ అసెంబ్లీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.గత 40 సంవత్సరాలుగా పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మన పక్కన ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి,కేరళ రాష్ట్రాల్లో అక్కడ ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఆశా, అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అన్నారు. ఐసిడిఎస్, ఎన్‌హెచ్ఎం పథకాలకులకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, డీఏ డీఏలు చెల్లించాలన్నారు .ప్రమాద బీమా సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని,ఆరోగ్య లక్ష్మీ మెనూ చార్జీలు ఒక్కరికి రూపాయలు 10కి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రవి గౌడ్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సరోజన, కె.సమ్మక్క, పద్మ, భాగ్యలక్ష్మి ఆశా యూనియన్ నాయకురాళ్లు ఆర్.నీలాదేవి, పద్మ, రజిత, సంధ్య సౌమ్య, నాగలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

సర్కార్ బడులలో సకల వసతులు : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

కెసిఆర్ పాలనలో సర్కార్ బడులలో సకల వసతుల ఏర్పాటు జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని మాటేడు గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో నూతన తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రజల భాగస్వామ్యం బాధ్యతగా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రజాఉపయోగ పథకాలు ఏ రాష్ట్రంలో చేయలేదన్నారు .తెలంగాణ రాష్ట్రంలో 7289 కోట్ల రూపాయలతో చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మహబూబాబాద్ జిల్లాలో తొలిసారిగా మాటేడు గ్రామంలో అధునాతన వసతులతో 3 డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేసి నూతనంగా ప్రారంభించారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యా బోధన బాగుందన్నారు. పదోతరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులను తీసుకొని విద్యా బోధన చేసి వారికి స్నాక్స్ అందజేయాలని గ్రామస్తులను కోరారు. గతంలో ఈ పాఠశాల అభివృద్ధికి



లక్ష్మారెడ్డి పనిచేశారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దిన గ్రామస్తులకు అభినందనలు తెలియజేశారు. గ్రామంలో కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని ఇంకా ఈ గ్రామాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. కాకతీయుల కాలంనాటి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా కూడా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఉండడంతో అభివృద్ధి చేయలేకపోతున్నామని గ్రామస్తులకు తెలిపారు. ఈ పురావస్తు శాఖ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో అనుమతులు లేటవుతున్నాయని అన్నారు. ఇక్కడి ఆలయాన్ని పూర్వవైవం తీసుకొస్తానని గ్రామస్తులకు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 500 కోట్ల రూపాయలతో హాస్పిటల్ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 316 పాఠశాలలు మంజూరు అయ్యాయని, 44 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. మన ఊరు మనబడి మంచి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మంచిగా విద్య బోధన చేసి వారిని వృద్ధిలోకి తీసుకురావాలన్నారు. ప్రారంభోత్సవం అనంతరం పాఠశాల ఆధునికరణలో భాగంగా ఆటస్థలం ఏర్పాటు చేసి మంత్రి వాలీబాల్ ఆట ఆడారు. అనంతరం విద్యార్థులలో కలిసి వేదిక వద్దే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, జిల్లా విద్యాధికారి రామారావు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత, సర్పంచ్ వల్లపు శోభ, ఎంపీటీసీ దీకొండ కవిత, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ సాయిలు వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రామ సహాయం కిషోర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు, కాంట్రాక్టర్ వెంకటయ్య గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడు మాకొద్దు

రోడ్డు పై బైటాయించిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మద్దతు - ఉపాధ్యాయుడుని బదిలీ చేస్తూ విద్య శాఖ ఉత్తర్వులు



నవతెలంగాణ-గార్ల

తాగుబోతు ఉపాధ్యాయుడు మాకొద్దు అంటూ విద్యార్థులు రోడ్డు ఎక్కి అందోళన చేసిన సంఘటన మండలంలోని సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జి.కృష్ణ అనే గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కృష్ణ గతకొంత కాలంగా పాఠశాలకు మద్యం సేవించి వస్తున్నాడని, తరగతి గదిలో పాఠాలు కూడా సరిగ్గా చెప్పేవాడు కాదని, విద్యార్థునుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని విద్యార్థులు ఆరోపించారు. పాఠశాల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పాఠశాల విద్యార్థులతో బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ ఉండటంతో గతంలో అనేక సార్లు పాఠశాల హెచ్ లోకేష్, మండల విద్య శాఖ అధికారుల దృష్టికి తీసుక వెళ్ళిన సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వెలిబుచ్చారు. భాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడు తీరులో ఎలాంటి మార్పు రాకపోవడంతో పాఠశాల ముందు ఉన్న ప్రధాన రహదారి పై విద్యార్థులు ఎండలో దాదాపు రెండు గంటల పాటు బైటాయించి ప్లకార్డులు చేత పట్టుకుని అందోళన చేపట్టారు. విద్యార్థుల అందోళనతో ప్రధాన రహదారి పై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులునెలకొన్నాయి.ఎస్సై బానోత్‌వెంకన్న అధ్వర్యంలో పోలీసులు శాంతియుతంగా అందోళన చేసేవరకు బందోబస్తుగా ఉన్నారు.

విద్యార్థుల అందోళనకు ఎస్ఎఫ్ఐ మద్దతు...

పాఠశాలలో విధులపట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ, పాఠశాలకు మద్యం సేవించి వస్తున్న ఉపాధ్యాయుడును పాఠశాల నుండి బదిలీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేళోత్ సాయి కుమార్ డిమాండ్ చేశారు. సీతంపేట పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు క్రిష్ణను సస్పెండ్ చేయాలని విద్యార్థులు చేస్తున్న అందోళనకు ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపి రోడ్డు పై బైటాయించి అందోళన చేపట్టారు.మద్దతు తెలిపిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జి.సూర్య ప్రకాష్, ఉపేందర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడిని బదిలీ చేస్తూ తక్షణ ఉత్తర్వులు...

గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు జి.కృష్ణను బదిలీ చేయాలని విద్యార్థులు రోడ్డు పై బీష్మించి కూర్చోవడంతో ఎఇవో బి.పూల్‌చంద్ అందోళన వద్దకు చేరుకొని విద్యార్థులకు హామీ ఇచ్చినప్పటికీ బదిలీ ఉత్తర్వులు జారీ చేసే వరకు అందోళన కొన సాగిస్తామని తేల్చి చెప్పారు. దీంతో చేసేది ఎమి లేక సమస్యను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుని వెళ్ళారు. విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకుల అందోళనతో స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు జి.కృష్ణను జిల్లాలోని మరిపెడ మండలం నిలకుర్తి ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థులు అందోళన విరమించుకున్నారు. ఈ అందోళనకు ఎంపిటీసి గుండె బోయిన నాగమణి మద్దతు తెలిపారు.

మహాలక్ష్మి మరణం తీరని లోటు





నవతెలంగాణ-కురవి

సిపిఐ(యం) పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి కురవి గ్రామానికి చెందిన ఆమెడ నాగయ్య తల్లి మహాలక్ష్మి (90) మంగళవారం వృద్ధాప్య భారంతో మరణించారు. కాగా బంధువులు,ప్రజల సందర్శనార్థం వారి స్వగృహం మండల కేంద్రం కురవి నందు భౌతిక గాయాన్ని ఉంచగా సిపిఎం పార్టీ కురవి మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఆకుల రాజులు, గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ తదితరులు మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

రెడ్యా నాయక్ పరామర్శ

డోర్నకల్ శాసనసభ్యుడు డిఎస్ రెడ్యా నాయక్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట కురివి మండలం పరిషత్ అధ్యక్షులు గుగులోతు పద్మావతి రవి నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోటలాలయ్య పాల్గొన్నారు.

మహాలక్ష్మి మరణం తీరంలోటు బండి వెంకటరెడ్డి

మహాలక్ష్మి మృతదేహం వద్ద కురవి మండల జడ్పిటిసి బండి వెంకటరెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహోదరుడు ఆంధ్ర జ్యోతి సీనియర్ పాత్రికేయులు ఆమెడ శ్రీధర్ నాయనమ్మ ఆమెడ మహాలక్ష్మి మరణం తీరనిలోటని కురవి మండల జడ్పిటీసి బండి వెంకటరెడ్డి సంతాపాన్ని ప్రకటించారు. ఆయన వెంట కురవి ఆలయ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ చిన్నం భాస్కర్, సర్పంచ్‌లు బోడ శ్రీను, జంగిలి హరిప్రసాద్ భారాస మండల నాయకులు బాదే నాగన్న, బెడద వీరన్న, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

టీచర్ రాజేశ్వరీ వెంటనే సస్పెండ్ చెయ్యాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ములుగు/వెంకటాపురం

వెంకటాపురం మండలంలో గల చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ రాజేశ్వరిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పై విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆశ్రమ పాఠశాల టీచర్ రాజేశ్వరి విద్యార్థులు స్నానం చేస్తుంటే వారి ఫోటోలు తీసి బెదిరించిందని ఎన్నోసార్లు విద్యార్థులు అధికారులకు తెలియజేసిన గాని ఇంతవరకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థుల బోధన నిర్వహించకుండా సంబంధిత టీచర్స్ పూర్తి నిర్లక్ష్యంగా వేధిస్తున్నారని, విద్యార్థులను పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు కలవడం కోసం వచ్చిన పేరెంట్స్ పట్ల గౌరవం లేకుండా అగౌరవంగా సంబంధిత టీచర్ వ్యహరిస్తూ వారి పట్ల దురుసుగా ప్రవర్తించారని అన్నారు. అమ్మాయిలు స్నానం చేస్తున్న వైపు వెళ్ళటం అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తి



న్నా సంబంధిత ప్రిన్సిపాల్ పట్టించు కోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వై,రాజేశ్వరి టీచర్ వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి కుమార్, వంశి, సిద్ధు,హేమంత్ తదితరుల పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



మహా శివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 12 నుండి 21 వరకు జరిగే చండిక అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పాలకమండలితో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈనెల 12 నుండి 16 వరకు చండిక అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 17 నుండి 21 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 18న జరిగే శివపార్వతుల కళ్యాణానికి నియోజకవర్గంలో పాటు ఉమ్మడి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అంతకుముందు ఆలయ పాలకమండలితో పాటు అర్చకులు మంత్రి ఎర్రబెల్లికి అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈవో నండూరి రజిని కుమారి, పాలకమండలి సభ్యులు చిక్కుడు రాములు, బజ్జూరి వేణుగోపాల్, ధరావత్ యాకూబ్ నాయక్, తీగల సత్తయ్య, ఆలయ అర్చకులు దేవగిరి రామన్న, డివిఆర్ శర్మ, ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ పరీక్ష ఫీజు చెల్లించాలి : విజయ్ కుమార్

నవతెలంగాణ-పెద్దవంగర

ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఈ నెల 10 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని ఓపెన్ స్కూల్ మండల కోఆర్డినేటర్ ఆర్రోజు విజయ్ కుమార్ బుధవారం ఓ ప్రకటన తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10 వరకు అపరాధ రుసుము లేకుండా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు.

గద్దెలకు చేరుకున్న సారలమ్మ

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ఐలాపూర్ గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో మొదటగా సర్వాయి గ్రామం నుండి సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా ఐలాపూర్ గ్రామంలోని తన గద్దెలకు సారలమ్మ చేరుకుంది. సర్వాయి గ్రామం నుండి ప్రధాన పూజారులు వడ్డెలు భక్తులు ఐలాపూర్ గ్రామం చేరుకున్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు ఎడ్ల బండ్ల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా, సమ్మక్క సారలమ్మ జాతరలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కలుపు మందు వేస్తే పంట ఎండి పాయే...

నవతెలంగాణ-కొత్తగూడ

కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊసిపోయినట్లు వరిలో కలుపు నివారణ మందు పిచికారీ చేస్తే పొలం ఎండిపోయిన సంఘటన కొత్తగూడ మండలంలోని రేన్యతండాలో వెలుగు చూసింది. బాధిత రైతు అజ్మీర యాక తెలిపిన వివరాల ప్రకారం తనకు ఉన్న నాలుగున్నర ఎకరాల పొలంలో నాటు వేశాను. నాటు సమయంలో కలుపు మందు వేయలేదు. కలుపు మందు కోసం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్‌లో గల మనగ్రోమోర్ సెంటర్‌కు వెళ్లి నామినీ గోల్డ్ మందు కావాలని అడిగాడు. టాటా కంపెనీ మందు వచ్చింది నామినీ గోల్డ్ కంటే బాగా పని చేస్తుంది అని తారక్‌తో పాటు జెమిక్స్ అనే మందులను మన గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు రైతుకు అంటగట్టారు. అవి తెచ్చిన రైతు రెండు కలిపి పిచికారీ చేశారు. మన గ్రోమోర్ నిర్వాహకులు చెప్పినట్లు మూడు ఎకరాలకు మందు పిచికారి చేసినట్లు రైతు వివరించారు. పిచికారీ చేసిన తరువాత కలుపుతో పాటు నాటు ఎర్రబారి చనిపోతుంది.పలుమార్లు మన గ్రోమోర్ సెంటర్ యాజమాన్యానికి తెలిపితే పొలం వద్దకు వచ్చి చూస్తామని చెప్పి ఇప్పుడు ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరిస్తున్నారని రైతు లబోదిబో అంటున్నాడు. ఇప్పటి వరకు 70వేల రూపాయలు ఖర్చు అయిందని వివరించాడు. అధికారులు చొరవ తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

కుట్టు శిక్షణతో మహిళలకు విస్తృత ఉపాధి లభిస్తుందని అమ్మాపురం ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు.బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు టశిక్షణ శిబిరాన్ని ఎంపీటీసీ విక్రమ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ18-35 ఏళ్ల మహిళలకు నియోజకవర్గంలో కుట్టు శిక్షణ అందించడం గర్వకారణం అని తెలిపారు. శిక్షణ సమయంలో రూ.17 వేల భృతి అందించడం గర్వకారణం అన్నారు. మహిళామణులు అని రంగాల్లో ముందుండాలని, స్వయం ఉపాధి పొందాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు స్వయం ఉపాధి పొందితే కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వరదయ్య, సీసీ సాయి మల్లు, శిక్షకు రాలు కొత్తూరు సరస్వతి, వివో అధ్యక్షురాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిగలవీడులో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 5000 విలువ గల స్టడీ మెటీరియల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పెనుగొండ యాకేందర్ గారు అందించడం అభినందనీయమని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తెలిపారు. బుధవారం10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యాకేందర్ అందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహం లభిస్తుందని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించాలని అన్నారు. కష్టంతో కాకుండా ఇష్టపడే చదివి ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి గురువులు బోధించిన ఆటలను ప్రత్యేక శ్రద్ధ పెట్టి విని మరుసటి రోజు ఆ పాఠాన్ని సంబంధిత ఉపాధ్యాయుడికి అప్పజెప్పాలని తెలిపారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినట్లయితే విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని నెరవేరే అవకాశం ఉందని తెలిపారు. రానున్న పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతిగా 3,000, రెండో బహుమతిగా 2,000,మూడో బహుమతిగా 1,000 రూపాయలు అందజేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహనా చారి, సునీత, ఆచారి భవాని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మన ఊరు-మన బడి పథకం మొదటి దశ క్రింద ఎంపిక చేయబడిన మండల కేంద్రంలోని జిపి రోడ్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోరూ.8.24 లక్షలతో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనులను బుధవారం ఇల్లందు శాసన సభ్యులు బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు-మనబడి కార్యక్రమం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మన తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ఎక్కడలేని విధంగా విద్యకు పెద్దపీఠం వేసి విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రభుత్వ బడులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయని, ఈ గొప్ప అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాత గణేష్, ఎంపిడివో చలపతిరావు, ఎంఇఓ పూల్ చంద్, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, అధికారులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సహాయకులను నియమించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు ప్రాజెక్టు పరిధిలో స్త్రీ, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు పిల్లలకు, మహిళలకు ఎదుగుదలకై పౌష్టికాహారం అందించడానికి అంగన్ వాడి కేంద్రాల్లో అంగన్వాడి సహాయకులను నియమించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు జడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ బుధవారం వినతిపత్రం అందజేశారు. తొర్రూరు ప్రాజెక్ట్ పరిదిలోని తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల్లో 76 కేంద్రాల్లో (హెల్పర్)సహాయకులు గత కొంతకాలంగా ఖాళీగా ఉంటున్నాయని, టీచర్లే అన్ని పనులు చేసుకుంటున్నరని, ప్రభుత్వం చే సంబంధిత ఉన్నతాధికారుల ద్వారా వారిని నియమించుటకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖాళీల జాబితాను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకు అందజేసారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





ఉపాధ్యాయురాలి సెలవుతో తెరుచుకొని పాఠశాల

శాయంపేట : మండల కేంద్రంలోని దళిత కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బుధవారం సెలవు పై వెళ్లడంతో పాఠశాల తలుపులు తెరుచుకోలేదు. దీంతో విద్యార్థులు వరండాలోనే చదువుకున్నారు. మధ్యాహ్నం వరకు విద్యార్థులు ఆరు బయట ఉండడంతో విషయం తెలుసుకున్న వైయస్సార్ టిపి మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ ఇన్చార్జి ఎంఈఓ కు సమాచారం అందించారు. ఎంఈఓ వెంటనే సీఆర్పిని పంపించి పాఠశాల తాళం తెరిపించారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఇటీవల మతి చెందిన సంకినేని యాకయ్య, చీదురు పంచమ్మ, బోట్ల శాంతమ్మ కుటుంబాలను బుధవారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వరరావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ అధ్యక్షులు మెరుగు వెంకన్న, వార్డు సభ్యులు చిన్నపెల్లి కుమార్, తిరుపతి, క్రిష్టయ్య, అజయ్, మోహన్, ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ దామర సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందించబడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మాదారపు రతన్, వేల్పుల రాజ్‌కుమార్, రమేష్, దామెర కట్టయ్య, రమణారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాజీపేట

వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రభాగాన నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నానని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని మడికొండ హిల్స్ కాలనీ, వాల్మీకి కాలనీల్లో 64లక్షల 50వేలతో చేపట్టనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దేశ ప్రజలకు అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ జాతీయ పార్టీకి రూపకల్పన చేశారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ దువ్వ శ్రీకాంత్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ పోలేపల్లి రామ్మూర్తి, వాల్మీకి సంఘం అధ్యక్షులు లింగమూర్తి, సురేష్, రాజేందర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మెరిసిన 'కివి'విద్యార్థులు



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో నందన గార్డెన్ లో జరిగిన దమ్మికా కాయ్ షిటోరియో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 2023 అంతర రాష్ట్ర కరాటే పోటీలలో వరంగల్ జిల్లా కరీమాబాద్‌లోని కివి పబ్లిక్ హైస్కూల్ విద్యార్థులు బంగారు, వెండి పతకాలతో మెరిసిపోయారు. పది జిల్లాల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో కరీమాబాద్ విద్యార్థిని, విద్యార్థులకు కుమిటీ విభాగంలో శ్రీరామ్ భరత్ వాజ్ సాయి చరణ్ కు బంగారు పతకాలు సాధించారు. ఎస్.చరణ్, నిఖిలేశ్వర్, శ్రీనిధి లు కాటస్ విభాగంలో వెండి పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను కివి పబ్లిక్ హై స్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి, వాయిస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పిఈటి రాజు, ఎస్.ప్రకాష్, కోచ్ బండారి సంతోష్, రణదీప్ లు అభినందించారు.

చర్లపల్లి ఎంపీపీఎస్‌లో అవగాహన సదస్సు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బిఆర్ఎస్‌కే ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ టీం తో డిస్ట్రిక్ట్ ఎర్లీ వెన్షన్ సెంటర్ నుండి ఎంజీఎం సోషల్ కౌన్సిలర్ అలాగే ఆరోగ్య బృందం వచ్చి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను ఎంజీఎం ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సమాజంలో పిల్లలపై జరుగుతున్న ఆకత్యాలపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, మొబైల్ వాడకం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, న్యూట్రిషన్ కౌన్సిలింగ్, మెడికల్ సోషల్ కౌన్సిలింగ్, గ్రామ సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి ఆరు నెలలకోసారి హెల్త్ స్క్రీనింగ్ అలాగే కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.

ఈ స్క్రీనింగ్ లో వైద్య బందం డాక్టర్ సంధ్యారాణి, ఏఎన్ఎం కవిత, సోషల్ కౌన్సిలర్ లావణ్య, గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, శ్రీదేవి, మోడల్ సుకన్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణ కోసం దోమల మందు పిచికారి



నవతెలంగాణ-కాజీపేట

దోమల నివారణ కోసం అర్బన్ మలేరియా బయాలజిస్ట్ హెల్త్ ఇన్స్పెక్టర్ బల బద్ర రవి, హెల్త్ అసిస్టెంట్ స్వామి, అర్బన్ మలేరియా అధ్యక్షులు నద్దునూరి రాజేష్ కన్నా ఆధ్వర్యంలో 65 డివిజన్ స్థానిక కార్పొరేటర్ దివ్య రాణిరాజు నాయక్ ప ర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది బుధవారం గ్యాంగ్ వర్క్ నిర్వహించారు. డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్, బోదకాలు, వంటి వ్యాధులు రాకుండా దోమల మందును నీటి గుంటలలో మురికి కాలువలలో పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అర్బన్ మలేరియా సిబ్బంది, నర్సయ్య, రాజు పాల్గొన్నారు.

కొత్త విధానంలో కొంత ఊరట

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-హన్మకొండ

బుధవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో గతంలో ఉన్న ఆదాయ పన్ను స్లాబులు ఆరు నుం చి ఐదుకు తగ్గించారనీ టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు అన్నారు. గత బడ్జెట్లో ప్రవేశపెట్టిన నూతన పన్ను స్లాబులను ఉద్యోగులు ఎంచుకోకుండా పాత స్లాబ్ లోనే అనుసరించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదాయపన్ను రిబేటును ఏడు లక్షలకు పెంచడం కొంత ఉద్యోగులకు ఊరట ఇచ్చే అంశం.

కానీ ఆదాయం ఏడు లక్షలు దాటిన వారికి మరిన్ని ఊరట కలిగించే అంశాలు తీసుకుంటే బాగుండేది. ప్రస్తుతం మూడు లక్షల ఆదాయం ఉన్న వారికి ఎటువంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. దీన్ని 5 లక్షలకు పెంచితే బాగుండేది. పాత పన్ను స్లాబ్ విధానంలోనే ఉద్యోగులకు మేలు చేకూర్చే అంశాలు తీసుకుంటే బాగుండేది. ప్రస్తుతం అందరూ పాత పన్ను విధానాన్ని అనుసరిస్తున్నారు .ఈరోజు ఈరోజు ప్రకటించిన ఆదాయ పనులు స్లాబుల వల్ల పాత విధానానికి ,కొత్త విధానానికి ఉన్న నష్టాన్ని కొంత భర్తీ చేసే విధంగా ఉందన్నారు.

అల్పాహారం కోసం విద్యార్థులకు తప్పనితిప్పలు



నవతెలంగాణ-వరంగల్

బాబోయ్ వరంగల్ జిల్లా అన్ని పాఠశాలలో అన్ని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షల గురించి స్పెషల్ రివిజన్ క్లాసులు ప్రత్యేక అధికారులు సదుద్దేశంతో ప్రారంభించిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం 8:30 గంటల నుండి తొమ్మిదిన్నర గంటల వరకు అదేవిధంగా సాయంత్రం 4:30 నుండి 6 గంటల వరకు రోజుకు ఒక్క సబ్జెక్ట్ ఉపాధ్యాయుడితో స్పెషల్ క్లాసులు తో రివిజన్ జనవరి 6 నుండి ప్రారంభమైంది స్పెషల్ క్లాసులు మార్చి 29 వరకు నిర్వహిస్తారు. పదవ తరగతి స్పెషల్ క్లాస్సెస్ 25 రోజులు గడిచిన పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రభుత్వం అందజేయకపోవడంతో ఇంటికి వెళ్లే సమయం లేక పదో తరగతి విద్యార్థులు సాయంకాల సమయంలో కడుపు ఎండగట్టుకొని ఆకలితో అలమటిస్తూ స్పెషల్ క్లాస్ లకు హాజరవుతున్నారు. అల్పాహారం లేకపోవడంతో స్పెషల్ క్లాసులు రివిజన్ చేయడానికి కొంతమంది పదవ తరగతి విద్యార్థులు అనాసక్తి చూపుతున్నారని పలువురు చర్చించుకుం టున్నారు.కొన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లు కొంత డబ్బులు విరాళంగా ఇచ్చి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. కానీ పదవ తరగతిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం ఉపాధ్యాయుల నుండి, లేదా దాతల నుండి ఎటువంటి విరాళాలు అందకపోవడంతో విద్యార్థులకు అల్పాహారం లేక ఆకలితో అల్మటిస్తున్నారు. కరోనాకు ముందు కలెక్టర్ నుండి లేదా దాతల నుండి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం కోసం ప్రతి విద్యార్థికి సుమారు 5 రూపాయల చొప్పున అందజేసేవారు.

ఈ విద్యా సంవత్సరంలో స్పెషల్ క్లాసులు 10వ తరగతి విద్యార్థులకు 25 రోజులు నుండి నడుస్తున్నాయి. పలు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంతవరకు అల్పాహారం అందకపోవడంతో అల్పాహారం కోసం విద్యార్థులు ఇంటికి వెళ్లి వస్తామని కొంతమంది విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరు కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.ఎక్కువమంది ప్రభుత్వ పాఠశాలలకు పేద విద్యార్థులు వస్తారు. కాబట్టి గతంలో కలెక్టర్ నుండి లేదా దాతల నుండి అల్పాహారం అందజేసేవారు. కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల నుండి దాతలు అల్పాహారం అందజేస్తున్నప్పటికీ, కలెక్టర్ నుండి నిధులు ఇవ్వకపోవడంతో పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందటం లేదని పలువురు విద్యార్థులు అనుకుంటున్నారు.

ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తే ప్రభు త్వం సఫలీకృతం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. పదవ తరగతి విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించడం పైన పెట్టిన ప్రత్యేక దష్టి విద్యార్థులకు అందించే అల్పాహారంపై కూడ ప్రత్యేక దష్టి పెడితే ప్రభుత్వం సఫలీకతం అవుతుందని అని పలువురు అనుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని పలువురు అనుకుంటున్నారు.

ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తా : వాసంతి, డీఈవో వరంగల్



గతంలో పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసుల్లో నిర్వహించిన క్రమంలో కలెక్టర్ నుండి దాతల నుండి అల్పాహారం అందజేసేది, ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి అల్పాహారం అందజేస్తున్నారు. మరికొన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విరాళం ఇచ్చి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. మరికొన్ని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందటం లేదని తమ దృష్టికి వచ్చింది ఈ విషయం గురించి ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్తాను.

విద్యార్థులకు అల్పాహారం అందజేయాలి : చుక్క ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిలా అధ్యక్షుడు



పదవ తరగతి విద్యార్థులు ఉదయం నుండి సాయంకాలం వరకు పాఠశాలలోనే ఉండటం వల్ల కొంత దూరం నుండి వస్తున్న విద్యార్థులు ఇంటికి వెళ్లలేక ఆకలితో ఉంటున్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ప్రభుత్వం అల్పాహారం అందజేయాలి.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కంజాపురం దామోదర్ అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో బుధవారం మోటివేషన్ క్లాస్ నిర్వహించారు . పిల్లల మానసిక వికాసం కుటుంబ వ్యవస్థ పై ఆధారపడి ఉంటుందన్నారు పిల్లలను తల్లిదండ్రులు మానసిక సంఘర్షణ కు గురికాకుండా చూడాలన్నారు. ప్రేమ ఆప్యాయతలు లోపించిన కుటుంబంలో పిల్లలు భవిష్యత్తులో నేర స్వభావానికి గురయ్యే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికల న్యాయ చట్టం ప్రకారం సేవలందిస్తున్నామన్నారు ఆపదలో ఉన్న బాల బాలికలకోసం తక్షణ సాయం కోసం రుచి చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బండి కుమార్, చైల్డ్ లైన్ టీం మెంబర్ బి.రవికృష్ణ అధ్యాపకులు కవిత తిరుపతి శంకర్ గంగరాజు సదానందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నాగుర్ల పరామర్శ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లెకు చెందిన ఆవుల నాగమల్లు అనారోగ్యంతో మతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ధర్మరావు, తెలంగాణ బి సి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వారికల కిషన్‌రావు, లోకాటి నగేష్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి నాగుర్ల రాజీరు, వరికెల రాజు, యూత్ అధ్యక్షుడు లోనే సతీష్, కొడపాక స్వామి, సురావు బాపూరావు, కొమురయ్య చిరంజీవి తో పాటు పలువురు పాల్గొన్నారు.

మండలంలోని ఒకటో వార్డ్ సభ్యురాలు లక్ష్మి కుమారుడు తోర్న అనిల్ ఇటీవల అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయం తెలుసుకున్న తెలంగాణ రైతుఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారిని వాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఓదార్చి, పరామర్శించారు. ఈ సందర్భంగా నాగుర్ల మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న నా దష్టికి తీసుకు వస్తే నావంతు సహాయ సహకారాలుతప్పకుండా అందిస్తానని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు .ఈ కార్యక్రమంలో లొకటి నగేష్, వరికల కిషన్ రావు, వాంకే రాజు, కుడ్ల సంజీవరావు, ఓరువాల కష్ణకాంత్, అట్టెం బాబు, వాంకే రాజయ్య, నాగరాజు, నూనె కుమార్, సాయికుమార్, దిలీప్, జి.రాకేష్, మోకిడి రాజు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ అంకేశ్వరపు అయిలయ్య తండ్రి సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్‌నాగూర్ల వెంకటేశ్వరరావు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు ఆర్థిక సహాయం అందించారు. తెలంగాణ ఉద్యమకారుడు, రిటైర్డ్ టీచర్ బలిజ నరసింహారాములు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను సందర్శించి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, చల్లా రాజిరెడ్డి, పొడిశెట్టి గణేష్, పసుల ప్రవీణ్, కార్తీక్, కిరణ్ పాల్గొన్నారు.

ఆధునికత పేరుతో రైతాంగాన్ని దివాళ తీయించే బడ్జెట్

నవతెలంగాణ-సంగెం

కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీసే విధంగా ఉందని ఆధునిక వ్యవసాయం పేరుతో కార్పొరేట్ కట్టబెట్టే విధంగా చర్యలు చేపట్టినట్లు అర్థమవుతుందని అఖిలభారత రైతు సమైక్య జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ అన్నారు ఈ మేరకు ఈరోజు బడ్జెట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై స్పందిస్తూ మొత్తం బడ్జెట్ 45 లక్షల కోట్లు ఉంటే దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయ రంగం కు కేవలం 1,25 కోట్ల మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు నూటికి డెబ్బేశాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి దీవిస్తున్నప్పటికీ కనీసం 30% కూడా నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని పైగా వ్యవసాయ రంగాన్ని ఆధునికరిస్తామని చెప్తూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు సబ్సిడీలో మాఫీ కల్పిస్తూ అసలు వ్యవసాయం చేసే రంగానికి మాత్రం గిట్టుబాటు ధరలు రుణమాఫీ ప్రస్తావన లేకపోవడం రైతులపై ఉన్న విపక్షత కనబడుతుందని మరోవైపు రైతులు పంటలు పండించడానికి కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులు పురుగుమందులు పరికరాలపై జీఎస్టీ విధించి ఎనలేని భారాలు మోపి రైతు ఆత్మహత్య కారణం అవుతున్నారు రైతాంగాన్ని వ్యవసాయం నుంచి దూరం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నట్టు బడ్జెట్ చూస్తే అర్థమవుతుందని అన్నారు ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను సైతం విస్మరించి దొడ్డిదారిన నల్ల చట్టాలను అమలు చేసేందుకు కుట్ర పన్నుతున్నట్లు కేంద్ర వైఖరి సస్టమవుతుంది అన్నారు లేకపోతే రుణమాఫీ మద్దతు ధర చట్టంపై ప్రకటన చేసి రైతుల ఉత్పత్తులపై జీఎస్టిని ఎత్తివేసి రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

విజ్ఞాన శాస్త్రంలో రాణిస్తున్న హనుమకొండ విద్యార్థులు



నవతెలంగాణ-హన్మకొండ

నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ సౌత్ ఇండియా సైన్స్ ఫేర్, స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ పోటీలలో హనుమకొండ జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నగరంలోని సైన్స్ సిటీలో గత నెల 27 నుండి 31 వరకు నిర్వ హించిన జాతీయస్థాయి చిల్డ్రన్స్‌సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టు పోటీలలో హసన్‌పర్తి మండలం పెంబర్తి ఏకశిలా హైస్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న ఎం.మన్విత స్వర్ణ పతకాన్ని సాధించి విజేతగా నిలిచింది. హెచ్. మాధవి సైన్స్ ఉపాధ్యాయిని పర్యవేక్షణలో 'బియ్యపు పొట్టు బూడిదతో నీటి శుద్ధీకరణ' అనే ప్రాజెక్టును రూపొందించి జిల్లా,రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభను చాటి జాతీయస్థాయిలో కూడా విజేతగా నిలిచి జాతీయ శాస్త్ర సాంకేతిక మండలి కార్యదర్శి నరోత్తం సాహూ, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సంచాలకులు సుజిత్ బెనర్జీ, కేంద్ర ప్రభుత్వ అధికారులు పూనమ్ భార్గవ్, లలిత్ శర్మల చేతులమీదుగా బంగారు పతకాన్ని స్వీకరించింది. హనుమకొండ జిల్లా నుండి ఎలుకతుర్తి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ మరియు దామర మండలం డిస్నీల్యాండ్ హై స్కూల్ విద్యార్థులు గతనెల నిర్మల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో ప్రతిభను చాటి జనవరి నెల 27 నుండి 31 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్ లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొనగా తెలంగాణ మోడల్ స్కూల్ ఎలుకతుర్తిలో 8వ. తరగతి చదువుతున్న విద్యార్థులు జే. గణేష్ బి.హరీష్‌లు 'నీ పథంలో గణితం' అనే ప్రాజెక్టును గణిత ఉపాధ్యాయిని వి.ఆచరిత మార్గద ర్శనంలో రూపొందించి ప్రదర్శించిన అంశం ప్రత్యేక బహుమతిని అందుకున్నది. అలాగే జనవరి 30న తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో భాగంగా హసన్‌పర్తి జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు దొంతుల శ్రీనివాస్ మార్గదర్శనంలో పదవ తరగతి విద్యార్థులు సిహెచ్ లక్ష్మీప్రసాద్ జి విష్ణువర్ధన్ లు రూపొందించిన 'టైం సేవింగ్ షాపింగ్ కార్ట్' అనే పరికరాన్ని యువ ఫౌండేషన్ సీఈవో అభిషేక్ గుప్తా మరియు యూనిసెఫ్ గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ హార్వ్ మారిన్, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సీఈవో శాంతతవుటంలు హైదరాబాదులోని టీ హబ్‌లో పరిశీలించి విద్యార్థుల ఆవిష్కరణను ప్రశం సించడమే కాకుండా పేటెంట్ హక్కులు పొందేం దుకు మరింత మెరుగులు దిద్ది పారిశ్రామిక ఉత్పత్తి కోసం పరిశీలిస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో హనుమకొండ జిల్లా నుండి బహుమతులు పొందిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి అబ్దుల్ హై మరియు జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి అభినందించారు.

సామాన్యులపై విధించిన ఏసీడీ చార్జీలు రద్దు చేయాలి

నడికుడ : రైతులకు 12 గంటల పగలు నాణ్యమైన విద్యుత్తు నిరంతరంగా అందించాలని గహ వినియోగదారులకు విధిస్తున్న ఎసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బిసి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వాగ్దానం ఉచితంగా రైతులకు 24 గంటల విద్యుత్తును అందిస్తామని చెప్పిన ఈ వాగ్దానాన్ని తుంగలో తొక్కి నేడు రైతులకు అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టడానికి పంటలు నష్టపోవడానికి కారణం అవుతుందని, ఈ విద్యుత్ కోతలను రాష్ట్ర ప్రభుత్వమే నివారించాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న, మిర్చి లాంటి పంటలకు అధిక పెట్టుబడులు పెట్టి అతి కష్టం మీద పంటలు పండిస్తు న్నారు.

ప్రభుత్వం విద్యు త్ కోతలతో రైతులను ఎనక ఇబ్బందులు పెడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ము స్పందించి ఉచిత విద్యుత్తు కనీసము పగటిపూట 12 గంటలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని రైతు సంఘం తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సొంతఇంటి కలను నెరవేర్చేదెప్పుడు

సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ, పేద, మధ్యతరగతి కుటుంబాల సొంత ఇంటి కల కలగానే ఉందని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ అన్నారు. బుధవారం సీపీఎం జిల్లా పార్టీ కార్యాలయంలో సౌత్ మండల ప్రజా సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలివ్వాలని, రెగ్యులరైజేషన్ చేయాలని, గతంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా ఈ జీవో ప్రభుత్వం తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాలో నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి రెగ్యులరైజేషన్ చేస్తానని ప్రభుత్వం చెప్పిందన్నారు కానీ జీవోను అమలు చేయకుండా హోల్డ్‌లో పెట్టిందన్నారు. పేద ప్రజలు వేలల్లో దరఖాస్తులు పెట్టుకున్నారు. ప్రస్తుతం అవి పెండింగ్ లో ఉన్నాయ నారు దీని ద్వారా నగరంలో ఉన్న వేలకుటుంబాలు గుడిసె వాసులకు పట్టాలు లేక మౌలిక సదుపాయాలకు నోచుకోలే దన్నారు. ఈ జీవో ప్రకారం గుడిసె వాసులందరికీ పట్టాలివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే చేసి డబుల్ బెడ్ రూమ్ లేనివారికి, స్థలం ఉండి ఇల్లు లేనివారికి 5 లక్షల రూ. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 58, 59 జీవో ప్రకారం పేదోళ్ళ అందరూ పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు అలకుంట్ల యకయ్య దూడపాక రాజేందర్, నోముల కిషోర్, అలకుంట్ల మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమరస్వామి, జెడా రమేష్, సుధాకర్, సాంబరాజు శ్వేతా, బుడిద రాధ, మనోహర్, చందర్, అర్షం రాంఖి, రాజు, సంపత్, వినయ్, బానోత్ రమ, శోభ, రాణి, రమ్య, కావశ్రీ, సుకర్ణా, స్రవంతి, చామంతి, తదితరులు పాల్గొన్నారు.

సొంత ప్రయోజనాల కోసమే రోడ్డు నిర్మాణం

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని పులుకుర్తి నుండి చంద్రగిరి గుట్టల వరకు నిర్మిస్తున్న 7.50 లక్షలతో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిర్మిస్తున్న రోడ్ ను సొంత ప్రయోజనాల కోసం నిర్మిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి చంద్రగిరి గుట్టలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అన్నారు. తక్కువ ధరతో రైతుల దగ్గర నుండి 100 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడని వాటిని 10 రెట్లకు విలువను పెంచుకోవడానికి తన అల్లుడు చంద్రగిరి గుట్టల్లో ఏర్పాటు చేసిన క్రషర్ కోసం రోడ్డును నిర్మిస్తూ రైతుల ప్రయోజనం కోసం చేస్తున్నట్లు చెప్పుకోవడం అక్కడి రైతులు గమనిస్తున్నారని అన్నారు .ఎమ్మెల్యే కాకముందు పది లక్షల విలువ ఉన్న ఆస్తులు ప్రస్తుతము పదివేల కోట్లకు ఎదిగాడని ఆయన విమర్శించారు. ఆయన ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై దష్టి పెట్టాల్సింది పోయి సొంత కాంట్రాక్టుల పైనే ఎక్కువ దష్టి పెడుతున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతులాల్, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజకుమార్, మాదారపు రతన్, చంద్ర కిరణ్ , రమణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పతిష్ఠాత్మక పథకం మిషన్ భగీరథ : మేయర్



నవతెలంగాణ-వరంగల్

మిషన్ భగీరథ పథకం అద్భుతమైనదని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం క్రింద 2017 సంవత్సరం లో మొట్టమొదటి ధర్మసాగర్ 60 ఎంఎల్‌డి ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి కరీంనగర్ ఎల్ఎండి నుండి నేరుగా నీటిని తెప్పించి వరంగల్ మహానగరంలోని అండర్ రైల్వే జోన్ ప్రాంతంలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. బుధవారం ధర్మసాగర్ రిజర్వాయర్, ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్‌ను, అత్యాధునతన నీటి పరీక్ష ల్యాబ్‌ను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.మిషన్ భగీరథ పథకంలో భాగంగా రిజర్వాయర్ వద్ద నిర్వహించబడుతున్న నీటి శుద్ధీకరణ ప్రక్రియను పరిశీలించి కొన సాగుతున్న తీరు అభినందించి, నీటి నిల్వల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏడాదికి 1.50 టీఎంసీ నీరు అవసరముంటుందని, దేవాదుల ద్వారా గత 5, 6 ఏళ్లుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటర్ సరిపోయిందని ,రెండు మూడు నెలలుగా దేవాదుల ప్రధాన పైపులైన్ మరమ్మత్తుల వల్ల పంపింగ్ ఆగిపోయిందని త్వరలోనే పంపింగ్ మొదలవుతుందని తెలిపారు.

జిల్లాకు చెందిన మంత్రులు,ఎమ్మెల్యేల సహకారంతో వీలైనంత తొందరలోనే తిరిగి పంపింగ్ మొదలు పెడతామని చెప్పారు. ప్రస్తుతం ధర్మసాగర్‌లో 250 ఎంసిఎఫ్‌టి ఉన్నాయని, నీరు రెండు నెలలకు సరిపోతుందని మేయర్ అన్నారు. ప్రజల తాగునీటి అవసరాల కోసం భవిష్యత్తులో పక్క ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమం లో ఈఈ బి.ఎల్.శ్రీనివాసరావు, డిఈ సంతోష్, ఏఈ అజ్మీరా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





పాఠశాలలు ఆధునిక దేవాలయాలు : ఎమ్మెల్యే గండ్ర

లింగాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభం : జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా





నవతెలంగాణ-రేగొండ

పాఠశాలలో ఆధునిక దేవాలయాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగాల గ్రామంలో మన ఊరు మన బడి పథకం కింద రూ.21 లక్షలతో అభివృద్ధి చేసిన పనులను భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మన ఊరు మనబడి పోస్టర్ ను ఆవిష్కరించారు. స్టేజిపై నృత్యాలు చేసిన బాలికలను అభినందించారు. పాఠశాలకు చెందిన ఆరవ తరగతి చదివే విద్యార్థులు జెసిబి తయారు చేయడంతో వారికి ప్రోత్సాహకంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి నగదు అంద చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్య వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కషి చేస్తున్నానని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య, వ్యవసాయ, ఉపాధి రంగాల పై దష్టి సారించి అభివద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు నిర్మిస్తూ అభివద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ ఇస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల సంఖ్యపెంచాలి :కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి మంచి వాతావరణాన్ని కల్పిస్తుందని జయశంకర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే బాగుండాలనే ఉద్దేశంతో ప్రతి పేదవాడు నాణ్యమైన చదువును చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం మన ఊరు మనబడి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. పాఠశాలలు అభివద్ధి చేస్తున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగడం లేదని విద్యార్థుల హాజరు పెంచేందుకు అధికారులు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు కషి చేయాలని కోరారు. పాఠశాలలను కాపాడుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చవద్దని అన్నారు. సర్పంచులే పాఠశాలలను కాపాడే బాధ్యత తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 149 పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించి పూర్తి చేశామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం అందిస్తున్నామని గుర్తు చేశారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మారుమూల ప్రాంతమైన భూపాలపల్లి జిల్లాలో హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలతో పోటీపడుతూ విద్యార్థులు టాలెంట్ తో చదువుతున్నారని గుర్తు చేశారు. లింగాల పాఠశాల విద్యార్థులను చూస్తుంటే ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, డిఇఓ రాంకుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపీపీలక్ష్మీ రవి, జడ్పిటిసి విజయ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞాన్ రావు, తాసిల్దార్ షరీఫ్ ఉద్దీన్, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ ప్రభాకర్, స్థానిక సర్పంచ్ మామిడి శెట్టి విజయ మహేందర్ ఎస్ఎంసి చైర్మన్ దొంగల కష్ణ గోరుకొత్తపల్లి, రేగొండ టిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు, రేగొండ బి ఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలేపాక బిక్షపతి, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, మాదాడి కర్ణాకర్ రెడ్డి, మైస బిక్షపతి, మహేందర్, సమ్మయ్య రజనీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి సాగర్ మండల స్పెషల్ ఆఫీసర్ సైలజ అన్నారు బుధవారం మండలంలోని జూకల్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ అందుల నివారణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఏపీఎం మంజుల, సర్పంచ్ పుట్టపాక మహేందర్, వైద్యులు మౌనిక, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

పది శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-మహాముత్తారం



రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ ప్రకటించగా అన్ని శాఖల లో అమలు చేయాలని అలాగే పార్లమెంటులో బిఆర్ఎస్ పార్టీ తరవున ఎంపీలచే కేంద్ర ప్రభుత్వంపై 10 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు ఒత్తిడి తీసుకోవాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని అటవీ హక్కుల చట్టం 2006 ను సవరణ చేసి 2015 వరకు ఆమోదం తెలుపుటకు పార్లమెంటులో గిరిజనుల తరవున ఎంపీ గళం విప్పాలని బుధవారం హైదరాబాదులో ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావుకి మెమొరండాన్ని సమర్పించడం జరిగినది. అదేవిధంగా ఏజెన్సీ ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం జీవో నెంబర్ మూడును రద్దు చేసిం దని ఆ జీవోను యధాతధంగా కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడిగా నడుస్తున్న అంగ న్వాడి టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించి రూ.40వేలజీతం ప్రకటించాలని కోరారు.

బిజెపి ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న మోసాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని బిఆర్ఎస్ పార్టీ మాకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు, గిరిజన గురుకులాల్లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న బోధినేతర సిబ్బందికి రెగ్యులేషన్ చేయాలని, ఆర్సిఓ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా భేరి జాతీయ అధ్యక్షులు దాసు రామ్ నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీ ర పూల్‌సింగ్‌నాయక్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ప్రకాష్ రాథోడ్ ఉన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ లోని 6వ తరగతి 2023?24 విద్యా సంవత్సరం ప్రవేశాలకు,7నుండి10వ తరగతి వరకు ఖాళీ ఉన్న సీట్లకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ హైమావతి తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల15 వరకు ఆన్ లైన్ లో htpp//telanganams. cgg. gov.in అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఏప్రిల్16న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.ఏదైనా సమాచారం కోసం 9573207645, 9030367240, 9948801256 అనే నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

మంత్రి ఎర్రబెల్లికి ఎమ్మెల్యే దుద్దిళ్ల కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహాముత్తారం

మంథని పంచాయతీ రాజ్ శాఖ నుండి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంబంధించిన నూతన సీసీ రోడ్లకు,సిసి డ్రైనేజీ మా ప్రతిపాదనలు పంపగా మంజూరు చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంథని ఎమ్మెల్యే దుద్దిల్లే శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హర్‌రావు, పలిమెలకు రూ.4.13 కోట్లు మంజూరు చేశారు. కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్ రావు, పలిమెల పరిధిలో, ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొట్టున్న కొన్ని సీసీ నూతన రోడ్డుల కోసం పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మంత్రికి విన్నవించగా మంజూరు చేయడం జరిగిందన్నారు. మరికొద్ది రోజుల్లో రోడ్డు పనులు జరుగుతాయి కావున వారికి మన నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రజలంత సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, మంథిని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ ఆకాంక్షించారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపి బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ సిఎండి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సుబ్రమణ్య స్వామి, సాయినాథ, దత్తాత్రేయ, నవగ్రహ, ఆంజనేయ స్వామి, నాగదేవతతదితర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ మల్లేష్ తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌గా వెంకట్రావు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఎనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పిన్నింటి వెంకట్రావు ఎన్నికైనట్లు తెలిపారు.మూడవ సారి డైరెక్టర్ గా వెంకట్రావు ఎన్నిక పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, వరంగల్ జెడ్పి ఛైర్ పర్సన్ గండ్ర జ్యోతి,ప్రజాప్రతి నిధులకు, రైతులకు, ప్రజలకు,మార్కెట్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ వైద్యునికి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి అసోసియేషన్ జిల్లా కోశాధికారి తూండ్ల శ్రీనివాస్ తల్లి తూండ్ల మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా అమె కుటుంబాన్ని బుధవారం గ్రామీణ వైద్యులు పరమార్షించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని రూ.5016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ పిఎంపి అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమార స్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు కట్టా చారీ, జిల్లా ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి జంబోజు రవింధర్, జిల్లా ప్రచార కార్యదర్శి మూషం అజయ్, ముడితనపెల్లి ప్రభాకర్, రూరల్ కార్యద ర్శి లింగమూర్తి, అర్బన్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాజమళ్ళు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-రేగొండ

నూతనంగా ఏర్పడ్డ గోరి కొత్తపల్లి మండల క్రీడాకారులకు బిఆర్ఎస్ నాయకులు టి షర్ట్స్ పంపిణీ చేశారు. బుధవారం గోరి కొత్తపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ మండల నాయకులు నిమ్మల శంకర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించి పేరు ప్రతిష్టలు సాధించుకోవాలని తెలిపారు. క్రీడాకారులకు తమ వంతు సాయం అందిస్తామని తెలిపారు. టీషర్ట్స్ అందించిన శంకర్ కు క్రీడాకారులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదనబోయిన రజిత రాజయ్య, ఎంపిటిసి హమీద్, మండల నాయకులు విష్ణు యాదవ్, సొసైటీ ఛైర్మన్ నరెడ్ల కుమారస్వామి, వార్డు మెంబర్ భట్టు శ్రీను, డైరెక్టర్ ఆవుల మహేందర్, సీనియర్ నాయకులు వంచనగిరి వీరేశం, భట్టు శ్రీనివాస్, యూత్ నాయకులు కట్ల కోటి, ఆకుల వెంకటేష్, అప్పని చంద్రమౌళి, సాధు బిక్షపతి, కట్ల నాగరాజు, సురం నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలందరూ ఈ నెల 11న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో నిర్వహించే మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై చల్ల రాజు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్ఐ మాట్లాడుతూ గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ కేసులు పరిష్కారం అవుతాయన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్, సివిల్, యాక్సిడెంట్లు, గొడవలు, చీటింగ్, భూ తగాదాలు, చిన్న చిన్న దొంగతనం కేసులు, పరిష్కారం అవుతాయని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : జెడ్పీవైస్ ఛైర్‌పర్సన్ కల్లెపు శోభరఘుపతిరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామాల అభివద్ధే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి వైస్ ఛైర్ పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గుర్రంపేట గ్రామాలలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా పెద్దాపూర్ గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి గుంటుక తిరుపతి ఇంటి వరకు 5 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణం, అదేవిధంగా ఐదు లక్షలతో బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గుర్రంపేట గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మల వన దేవతలను దర్శించుకుని గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పని చేస్తుందని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇంటింటికి మిషన్ భగీరథ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.. రానున్న రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి దేశంలో బి ఆర్ఎస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మామిడి మొండయ్య, మార్క శ్వేతా రవీందర్, ఎంపీటీసీలు పరుపాటి మహిపాల్ రెడ్డి,కొర్ర శీలాబాయి, ఉప సర్పంచులు, గ్రామ వార్డు సభ్యులు, బిఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత

నవతెలంగాణ-కాటారం



కాటారం మండలం గారేపల్లి సమీపంలోని బస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ప్రజల అవసరాల మేరకు నాడు ఒక వ్యక్తి ఆర్టీసీకి బస్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలం విరాళం ఇస్తే ఆర్టీసీ యాజమాన్యం బస్ స్టేషన్ నిర్మించారు. మూడేళ్ల క్రితం బస్ స్టేషన్ నిర్మాణాలను భూమి మాదే అంటూ తొలగించారు. వివరాలలోకి వెళితే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పట్టణంలోని గారేపల్లి లో బస్టాండ్ నిర్మాణానికి 1988 ఆగస్టు మూడో తారీఖున బొప్పారం గ్రామానికి చెందిన పూర రంగమ్మ ఆర్టీసీ బస్టాండ్ కు స్థలం ఇవ్వడానికి ఇష్టపూర్వకంగా ఎకరం భూమి ఇస్తున్నట్లు ఒప్పంద పత్రం రాసి ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఎకరం భూమి గిఫ్ట్ ఇస్తున్నట్లు రంగమ్మ పత్రం రాసి ఇవ్వడంతో సర్వేనెంబర్ 35 స్థలంలో బస్టాండ్ నిర్మించారు. కాలక్రమేనా ఈ ప్రాంతంలో భూములకు విపరీతమైన ధర పలకడంతో ఊర రంగమ్మ కు చెందిన సమీప బంధువులు ఆ స్థలం మాదేనంటూ 2017 సంవత్సరంలో బస్టాండ్ ను కూలగొట్టారు ఆర్టీసీ అధికారులు ఆ స్థలము ఆర్టీసీ దేనని హైకోర్టు నుండి స్టే ఆర్డర్ తీసుకొని వచ్చి బుధవారం బస్టాండ్ లోకి బస్సులను తీసుకువెళ్లడానికి ప్రయత్నించారు కొందరు గ్రామస్తులు,భూఆక్రమణదారులు ఆర్టీసీ అధికారులను అడ్డుకొని బస్టాండ్ లోకి బస్సులను వెళ్ళనీయమని రసభస చేశారు. 2017లో బస్టాండ్ కూలగొట్టడంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు కూలగొట్టిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.2021 జులై 19 న 35 సర్వే నెంబర్ గల భూమి ఆర్టీసీకి చెందుతుందని కాటారం తహసీల్దార్ ఆర్టీసీ అధికారులకు తెలియజేశారు. ఈ భూమి ఆర్టీసీకే చెందుతుందని స్పెషల్ ట్రిబ్యునల్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఈ2/42/2021 లేఖ ద్వారా మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ కు సమాచారం పంపించారు. బుధవారం గారేపల్లిలోని బస్టాండ్2 లోకి బస్సులు నడిపించడానికి ఆర్టిసి అధికారుల బందం విచ్చేసింది. ఆర్టీసీ బస్సులను బస్టాండ్2 ఆవరణలోకి రానీయమని భూఆక్రమణదారులు,కొందరు స్థానికులు బస్సులను రానీయకుండా అడ్డుకొని ఆర్టీసీ అధికారులతో వాగ్వాదానికి దిగారు.గారేపల్లి2 లో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని పోలీసులకు సమాచారం అందడంతో కాటారం ఎస్ఐ టు సుధాకర్ వచ్చి గొడవ జరగకుండా పరిస్థితిని అదుపులోకి తీసుక వచ్చారు. బస్టాండ్ టులోకి బస్సులు నడవాలని పూర్వ కరీంనగర్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంవో (ఆపరేషన్)చంద్రావు, డిప్యూటీ ఆర్ ఎం మెకానికల్ శివశంకర్, విఅండ్ ఎస్ఓ రవీందర్,ఆర్టీసీ ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు,డిఎంలు శ్రీనివాస్, మల్లేశం,మల్లయ్య,ప్రతిమరెడ్డి, బివికే మూర్తి, సివిల్ ఏఈ శ్రీనివాస్,ఆర్టీసీ సీనియర్ ఉద్యోగులు రాజిరెడ్డి,విసి మౌళి, రవితేజ, పోచయ్య,ఎంకె స్వామి,ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం

ఏడో రోజుకు చేరిన జీఎస్సార్ హాత్ సే హాత్ జోడో యాత్ర



నవతెలంగాణ-భూపాలపల్లి

టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇల్లు కట్టిస్తామని , టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణ రావు చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర ఏడవ రోజుకు చేరుకుంది. బుధవారం భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో భాస్కర్ గడ్డ, పెద్దకుంటపల్లి, వేశాలపల్లి, జంగేడు, ఫక్కీర్ గడ్డ, పైలట్ కాలనీ వరకు కొనసాగింది. అనంతరం పలు కాలనీలల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల గడుస్తున్నా, ఏ ఒక్క నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవని గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు.ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలును విస్మరించారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు.ఈ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, జోగు బుచ్చయ్య, పసునూటిరాజేందర్, బుర్ర చంద్రయ్య, గురిజాల రవి, నగావత్ నాను, రాజేందర్, 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీను, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, హైమద్, రాజసమ్మయ్య, ఆంజనేయులు, అభి, రాజు, బుర్ర కార్తీక్, శివరాం, ఉడుత మహేందర్, తోట రంజిత్, నగునూరి రజినీకాంత్, చరణ్, కిషోర్ రెడ్డి, మహేందర్, హఫీజ్, అశోక్, రాకేష్, సదానందం, ఎస్కెకే సాగర్, తిరుపతి లతో పాటు ఆయా కాలనీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని ఎనక పెల్లిమహాదేవపూర్ మండలంలోని ఏంకపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం రోజున కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ రాణి బాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ ప్రారంభించారు ఈ కంటి విలువ కార్యక్రమాన్ని గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని వారు కోరారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్యఅంబటిపెల్లి ఎంపిటిసి జయశ్రీడాక్టర్ జగదీష్హెల్త్ సూపర్వైజర్ మసూద్ అలీఏఎన్ఎంలు ఆశ వర్కర్లుఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

స్థలం కేటాయింపు

నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం, అంబేద్కర్ విగ్రహం కమిటీ హాల్ నిర్మాణం చేపట్టడం కోసం సంబంధిత రెవెన్యూ అధికారులు ఆర్ ఐ శ్రీనివాస్ సర్వేర్ రమేష్ 10 గుంటల భూమిని కేటాయించి హద్దురాలు వేసిగ్రామ సర్పంచి గోక స్వర్ణలతసదానందం అప్పగించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరాజు, వార్డు సభ్యులు గడ్డం కేదారి, మాజీ ఉపసర్పంచ్ పాగే రాజయ్య, గ్రామస్తులు తొట్ల రాజేష్, ప్రభాకర్, అనపర్తి రామయ్య, ఒడిదల రాజకుమార్, గోక నగేష్, కారోబార్ సాంబయ్య, మల్టీ పర్పస్ వర్కర్స్ మార్పాక రాజశేఖర్, గోక సడవలి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-మల్హర్‌రావు



కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని బిఆర్ఎస్ పార్టీ మంథిని నియోజకవర్గ ఇంచార్జీ పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఏఎమ్మార్ సిఎండి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సుబ్రమణ్య స్వామి, సాయినాథ, దత్తాత్రేయ, నవగ్రహ, ఆంజనేయ స్వామి, నాగదేవత తదితర విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. కార్మికుల సంక్షేమమే ద్యేయంగా బొగ్గు తవ్వకాలు చేపట్టాలని సిఎండి మహేశ్వర్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ మల్లేష్, ఏఎమ్మార్ కంపెనీ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నర్సరీల పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కుదురుపల్లి, ఎడపల్లి గ్రామపంచాయతీలో ఈజీఎస్ నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీల ప్రదేశములను ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టలకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఫీల్డ్‌అసిస్టెంట్ రాజశేఖర్, వనసేవక్‌లు ఉన్నారు.

సునీల్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిక

నవతెలంగాణ-కాటారం



కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంనికి సంబంధించిన పలువురు బిజెపిలో చేరినట్లు బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన, అభివద్ధి, సంక్షేమాలు చేసి బిజెపి పార్టీలో ప్రజలు చేరుకున్నారని అన్నారు. మంథని ప్రాంతం నుండి ఒక ప్రధాని, ఒక స్పీకర్, ఒక మంత్రి ఎన్నికయిన ఇప్పటికీ మంథని ప్రాంతం ఏ విధమైన అభివద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్, దోమల సమ్మయ్య, ఉడుముల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాటారం

మండలంలోని ఒడిపిలవాంచ గ్రామానికి చెందిన బిజెపి నాయకురాలు మేడ రజిత భర్త మేడ వెంకట రాజయ్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మల భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్, శ్రీహరి, వెంకటరెడ్డి, రమేష్, లింగయ్య, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.1.96 కోట్లు మంజూరు

నవతెలంగాణ-కాటారం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో సిసి రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపగా నిధులు మంజూరైనట్లు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తెలిపారు. కాటారం మండలం లోని ఆదివారం పేట 4 లక్షలు, అంకుసాపూర్ 10 లక్షలు, చిదినేపల్లి 4 లక్షలు, దామరకుంట 8 లక్షలు, ధర్మసాగర్ 4 లక్షలు, దేవరాంపల్లి 5 లక్షలు, ధన్వాడ 50 లక్షలు, గంగారం 10 లక్షలు, గుమ్మాలపల్లి 11 లక్షలు, గుండ్రాత్ పల్లి 5 లక్షలు, ఇబ్రహీంపల్లి 4 లక్షలు, జాదురావుపేట 4 లక్షలు, కాటారం 5 లక్షలు, కొత్తపల్లి 6లక్షలు, మేడిపల్లి 5 లక్షలు, ఒడిపిలవంచ 6 లక్షలు, శంకరం పల్లి 40 లక్షలు, వీరాపూర్ 6 లక్షలు, విలాసాగర్ 4 లక్షలు, చింతకాని 5 లక్షలు మంజూరు అయినట్లు శ్రీధర్ బాబు సందర్భంగా తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు మంథని నియోజకవర్గం ప్రజల పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు తల్లి కోట లక్ష్మీ (లచ్చమ్మ) పెద్దబుధవారం సాయంత్రం కర్మ కార్యక్రమంలో పాల్గొని, కోట లక్ష్మీ చిత్ర పటానికి పూలమాల వేసి,వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రకాష్ రెడ్డి, ఎండి.అక్బర్ ఖాన్, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్ కాటారం ఎంపీపీ సమ్మయ్యమహాముత్తారం జెడ్పిటిసి లింగమల శారద దుర్గయ్యల్ మలహర్ ఎంపీపీమలాల్ రావుకాటారం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డియూత్ అధ్యక్షులు సందీప్మైనార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నేత కుటుంబానికి ...

మహాదేవపూర్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్, సిరాజ్ తల్లి ఇటీవలమృతి చెందగా వారి కుటుంబాన్ని బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించారు.

రాష్ట్ర స్థాయికి జంగేడు విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎల్టా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంగ్ల భాష ప్రావీణ్య పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన జంగేడు ఉన్నత పాఠశాల విద్యార్థిని సాయి ప్రసన్నని బుధవారం జంగేడు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. తమ పాఠశాల గత పది సంవత్సరాలుగా ఆంగ్లమాధ్యమములో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యనందించి ఉన్నత స్థానంలో స్థిరపడటానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నామని ,

ఇందుకు కృషి చేసిన ఆంగ్ల ఉపాధ్యాయులు బాలశౌరెడ్డి, రమాదేవి గారికి అభినందలు తెలియచేసారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు బాబురావు , రాంధాన్ , విజయలక్ష్మి, రవీందర్, వాణి, రాజేంద్రమ్మ, మాధవీలత, ముస్తాక్, హనీఫ్, సృజన, మోహన్, సుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించే కార్యక్రమాన్ని బుధవారం లాంఛనంగా మంథని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి జిల్లా జెడ్పి ఛైర్మన్ పుట్ట మదూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షి నిరాకేష్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, ఎంపిపి రాణి బాయి,మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, సహకార బ్యాంకు ఛైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి, కాటారంమార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండ్యాల మమత,ఎంపిటిసి సల్ల రమణ, మంథని మహిళ నియోజకవర్గ ఇంచార్జి గీత, కాళేశ్వరం ఎంపిటిసి రెవెల్లి మమత, రైతు సమన్వయ అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు యండి అలీమ్ ఖాన్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మహేష్,ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ రాకేష్, నాయకులు అంకారి ప్రకాష్,ఓదెలు,మనోహర్,గుండాల కష్ణమూర్తి,అంకారి ప్రభాకర్, దేవేందర్, మెరుగు లక్ష్మణ్, లింగాల రామయ్య, కిరణ్, చందు, రమేష్, స్వప్న, అరుణ, కళాశాల అధ్యాపకులు.విద్యార్థులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని మొట్లతిమ్మాపురం గ్రామంలో కొమరం భీం యూత్ ఆధ్యరంలో నాలుగు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, రామచంద్రాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొలెబొయిన వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందుకోవాలని అన్నారు.

గీతా కార్మికుడిని ఆదుకోవాలి




నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బింగి యాకయ్య తాడి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి బలమైన గాయాలు తగిలాయని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బింగి యాకయ్యను బుధవారం ప్రమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల క్రితం యాకయ్య తాడిచెట్టు పై నుండి పడి బొక్కలు ఇరిగి ఇబ్బందులు పడుతున్నాడని, ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి బైరు రాజేష్ గౌడ్, నాయకులు కొయ్యడి యాకాంతం, ఉడత నరేష్, బత్తిని కిషన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ నాగిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

అందత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామీణ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం మండలంలోని వావిలాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నివారణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తున్నారని, ఆపరేషన్ల కోసం ఆసుపత్రులకు తరలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు హరికృష్ణ రెడ్డి, జ్యోతి, ఏఎన్ఎం ఫర్వీనా సుల్తాన, మంగమ్మ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గౌడ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-పాలకుర్తి

గౌడ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆ సమితి మండల అధ్యక్షుడు పొడి శెట్టి వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం పాలకుర్తి ఎక్సైజ్ శాఖ ఎస్సై కే.పద్మ గౌడ్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ గీత కార్మికులు అనునిత్యం అనేక సమస్యలను ఎదుర్కొంటూ గీత వృత్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. వృత్తి రీత్యా తాటి చెట్టు పై నుండి జారి పడి ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీ.ఓ.560ని వెంటనే అమలు చేయాలని, గౌడ కార్మికులకు మోటార్ సైకిల్ వెంటనే అందచేయాలని, గీత కార్మికులకు హైబ్రిడ్ గిరక తాటి మొక్కలు ప్రభుత్వమే ప్రతి సొసైటీకి అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూల వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు తాళ్ల పెల్లి ఉప్పలయ్య గౌడ్, గిరగాని సమ్మయ్య గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శులు బండి సోమయ్య గౌడ్, గూడ దామోదర్ గౌడ్, మూల ప్రభాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కోల లక్ష్మినారాయణ గౌడ్, వీరగొని అనిల్ గౌడ్, వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

తైక్వాండోలో మరిపెడ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మరిపెడ

హైదరాబాద్ ఘట్కేసర్ ఎన్ఎఫ్సీ నగర్లో జనవరి 27,28,29 వరకు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, కాడెట్ బాల, బాలికల తైక్వాండో పోటీలో మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ పొందారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి జూనియర్ 32 కేజీ విభాగంలో లవత్ ఉమేష్ చంద్ర బంగారు, కేడెట్ 53 కేజీ విభాగంలో హలావత్ జగదీష్ పాల్గొని కాంస్య పతకాలు సాధించారు. బుధవారం విద్యార్థులను జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అభినందించారు. మరిపెడకు చెందిన క్రీడాకారులను తైక్వాండో తీర్చి దిద్దిన జిల్లా కార్యదర్శి, కోచ్ కల్లేపల్లిరమేష్, కోసని మానసను అభినందించారు.

తైక్వాండో విజేతలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ 24వ వార్డ్ నుండి తైక్వాండో నేషనల్స్‌కి ఎంపికైన కోట కిరణ్, బి.మహేందర్‌ని సన్మానించి వారి ఇద్దరికి 4000 రూపాయల ఆర్థిక సహాయం వార్డ్ కౌన్సిలర్ మర్నేని వెంకన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్నేని కిరణ్,తుడుం నాగన్న, మారేడి శ్రీనివాస్,గొడిశాల శాంత్, దుర్గం కుమార్, గట్టిపల్లి కుమార్, పత్తి రాకేష్ పాల్గొన్నారు.

జాతర ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గంధంపల్లి గ్రామంలో మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో బుధవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ చాగర్లముడి భాస్కర్ రావు, వార్డు సభ్యులు చల్లా సురేష్, నాయకులు గట్టు శ్రీను, బానోత్ శ్రీనివాస్, పాతూరీ శ్రీనివాస్, బొడా సాయి, బాలరాజు, బానోత్ మంత్రియ, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేతన జీవులకు నిరాశ మిగిల్చిన బడ్జెట్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, వేతన జీవులకు కూడా నిరాశ మిగిల్చిందని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ బుధవారం ఒకప్రకటనలో అన్నారు. గతసంవత్సరం బడ్జెట్లో 2.64% నిధులు కేటాయించగా ఈసారి 2.51 శాతానికి, వైద్యానికి గతంలో 2.20% ఉండగా ప్రస్తుతం1.95 శాతానికి పరిమితం చేయడంతో ఉచిత విద్య, వైద్యం అటకెక్కి పేదలకు అందుబాటులో లేకుండా పోతుందన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యకు పది శాతం నిధులు కేటాయించాలన్న కొఠారి సూచనలు పట్టించుకోకుండా ఏటా నిధులను మరింత తగ్గించడంతో పేదలకు నాణ్యమైన విద్య అందకుండా పోతుందని పేర్కొన్నారు. 2014 నుండి పన్ను కనీస పరిమితి పెంచని ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం 50,000 పెంచి కనీస స్లాబ్‌ను 3లక్షల నుండి ప్రారంభించినప్పటికీ పెరిగిన ద్రవ్యోల్బనం, ధరల ప్రాతిపదికన లేకపోవడంతో ఊరట కలగడం లేదన్నారు. కనీస ఆదాయ పరిమితి 5లక్షలు చేస్తారని, సేవింగ్ పరిమితి కూడా 3లక్షలకు పెంచుతారని ఉద్యోగాలు ఆశిస్తే నిరాశ ఎదురైందని తెలిపారు.

ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-రఘునాథపల్లి


ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అసరాపల్లికి చెందిన వాంకుడోత్ శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై తన వ్యక్తిగత పనులు ముగించుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో జనగామ వైపు వెళ్తుండగా పాత బస్టాండ్ సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం బైక్ను ఢీకొట్టడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన అతని ప్రైవేట్ వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అభ్యర్థుల అవసరం దృష్ట్యా పెంపు నిర్ణయం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగానే ఏడు మార్కులు కలిపేందుకు తెలంగాణ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు నిర్ణయం తీసుకున్నదని యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ ముజీబ్ అక్తర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల రాత పరీక్షలలో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తప్పిదం వల్ల అన్యాయం జరుగుతుందని, అర్హత కలిగిన వారికి ఏడు మార్కులు కలపాలని నిరంతరం యూత్ కాంగ్రెస్ ముందుండి పోరాటంతో ప్రభుత్వం దిగి వచ్చిందని అన్నారు. దీంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పోరాటాల ఫలితంగా హైకోర్టు సూచనమేరకు కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు ఏడు మార్కులు కలుపడం జరిగిందన్నారు.

దొరవారి తిమ్మాపురం సందర్శించిన న్యూ డెమోక్రసీ బృందం



నవతెలంగాణ-గూడూరు

దొరవారి తిమ్మాపురం ఆదివాసులను టైగర్ జోన్ పేరుతో ఖాళీ చేయించాలనే ఆలోచన సరైనది కాదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు,ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ అత్యంత ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపురం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ గత 120 సంవత్సరాల నుండి ఇక్కడ ఆదివాసీలు జీవిస్తున్నారని వీరికి అనేక రకాల హక్కులు ఉన్నప్పటికీ ఖాళీ చేయాలనడం చట్ట వ్యతిరేకమని, ఆదివాసీలకు ఉన్నటువంటి చట్టాలను కూడా గ్రామసభ నిర్వహించకుండా దౌర్జన్యంగా ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ అధికారులు గ్రామంలోకి ప్రవేశించి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తూ కరెంటు కట్ చేయడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. దొరవారి తిమ్మాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం తక్షణమే ఏర్పాటు చేయాలని, కట్ చేసిన విద్యుత్తును వెంటనే ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. చట్ట వ్యతిరేకంగా ఆదివాసి ప్రజలనుఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు. ఏజెన్సీ గ్రామాన్ని ఖాళీ చేయాలని చూస్తున్న వివిధ శాఖల సమాలోచనచేసుకుని ఆదివాసులకు అండగా ఉండాలని సూచించారు. ఈ సందర్శనలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ బండారు ఐలయ్య, రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జీ సక్రు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు పుల్లన్న, జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు,పార్టీ జిల్లా నాయకులు హెచ్ లింగ్య, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే.బాబు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న, సిద్ధబోయిన జీవన్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు మండల సహాయ కార్యదర్శి పడిగ శ్రీను, ఏఐకేఎంఎస్ గూడూరు మండల సహాయ కార్యదర్శి దొంతోజు ఉపేంద్ర చారి, పాకాల ఎస్‌డిఎల్ సి నాయకులు సాంబరాజులు పాల్గొన్నారు.

సామాన్యుడి కష్టాలు పట్టించుకోని కేంద్ర బడ్జెట్

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్లో సామాన్యుడి కష్టాల గురించి ఏమి ప్రస్తావించలేదని సిపిఐ (ఎంఎల్)ప్రజాపందా తోర్రూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బడ్జెట్‌పై బుధవారం ఆయన మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా భారీగా పెరిగిన ఆయిల్ ఉత్పత్తుల ధరల గురించి ఒక్క మాట మాట్లాడలేదని, 405 రూపాయలు ఉన్న వంటగ్యాస్ నేడు 1100 పైకి, 70 రూపాయలు ఉన్న పెట్రోల్ నేడు 115 రూపాయలకు, డీజిల్ రేటు 95 రూపాయలకు చేరి కోట్లాదిమంది అవస్థలు పడుతుంటే ధరల తగ్గుదల గురించి ఏమాత్రం మాట్లాడలేదని అన్నారు. ఒక వైపు పెరుగుతున్న కుబేరుల మీద సంపద పన్ను వేసి సామాన్యుడికి ఉపాధి కల్పిస్తుందని ఆశతో ఎదురుచూసిన ఆమ్ ఆద్మీకి తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. అమృత్ ఉత్సవం పేరుతో అంకెల గారడీని ప్రకటించిన ఆర్థిక మంత్రి గత సంవత్సర కేటాయింపులు, విడుదల చేసిన నిధులు, ఖర్చు చేసిన వివరాలు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా రోజురోజుకు తీవ్రబోవుతున్న నిరుద్యోగం నేడు తారాస్థాయికి చేరిందని అనేక నివేదికలు ఘోషిస్తున్న నిర్దిష్టమైన ప్రతిపాదనలేవి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చూపలేదన్నారు. కార్మిక చట్టాల సవరణతో 44 కోట్ల మంది కార్మికులు తమ శ్రమలు అమ్ముకుంటున్న వారికి తగిన గుర్తింపు లేదు. కనీస వేతనం గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం శోచనీయం. రైతు పండించిన పంటలకు ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం స్థిరీకరణ నిధి ఏర్పాటు గురించి గానీ, ఈ బడ్జెట్లో ప్రస్తావించలేదు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ సంస్థలను గంపగుత్తగా అమ్ముతున్న మోడీ ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ ఇకపై వేగవంతం అవుతుందని ఈ బడ్జెట్లో స్పష్టం చేయటం దేశ ద్రోహకరమైన విధానం అన్నారు. విద్యార్థులకు,నిరుద్యోగులకు, కార్మికులకు రైతాంగానికి ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని మధ్యతరగతి పేద ప్రజానికానికి ఎలాంటి ప్రయోజనం లేని ఈ బీజేపీ ప్రభుత్వ జాతీయ బడ్జెట్ ప్రజలు తిరస్కరించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ప్రజలను కోరుతుందని, ధనికి వర్గాలకు ఊడిగం చేసే ఈ కేంద్ర బడ్జెట్ వ్యతిరేకంగా జరుగు ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.

వ్యవసాయానికి బడ్జెట్‌లో కోతలు విధించడం దుర్మార్గం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గఫూర్ పాషా



నవతెలంగాణ-ములుగు

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఆచరణలో వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కోతల విధించడం దుర్మార్గమని తెలంగాణ రైతు సంఘంరాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2023-24లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి రూ.1,15,531.79 కోట్లు కేటాయించిందని, ఇందులో వ్యవసాయానికి రూ.71,378 కోట్లు మాత్రమే కేటాయించి మిగిలిన నిధులు పథకాలకు కేటాయించిందని, పథకాల పేర్లు మార్చిందన్నారు. 2022-23 సంవత్సరం రూ.1,24,000 కోట్లు కేటాయించిందని, ఇందులో రైతులకు వడ్డీమాఫీ (19,550 కోట్లు), కిసాన్ సమ్మాన్ (68,000 కోట్లు), ఫసల్‌బీమా (15,500 కోట్లు), మార్కెట్ జోక్యం (500 కోట్లు) కింద కేటాయింపులు చేశారన్నారు. అంతకు ముందు ఏఐబిపి కింద అన్ని అనుమతులు పొందిన సాగునీటి వనరులకు కేంద్రం నుండి అన్ని రాష్ట్రాలకు రూ.4,000 కోట్లు ఇస్తుండగా గత సంవత్సరం నుండి దానిని తగ్గించి వేశారని, పరిశోధనలకు గతంలో రూ.8,513 కోట్లు ఇవ్వగా దానిని రూ.9,000 కోట్లకు పెంచినప్పటికీ పరిశోధనలకు మాత్రం రూ.8,941 కోట్లు మాత్రమే కేటాయింపు చూపారన్నారు. పశు సంవర్ధక శాఖకు గతంలో రూ.4,000 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.4,687 కోట్లు నామమాత్రంగా పెంచుతూ కేటాయించారని, వ్యవసాయ రంగానికి మొత్తం బడ్జెట్‌లో 3.2 శాతం మాత్రమే కేటాయింపులు చూపారని, పరిశోధనలకు, విదేశాలపై ఆధారపడి దేశీయంగా ఉన్న పరిశోధనలను మూసి వేస్తున్నారని అన్నారు. వాతావరణ పరిస్థితుల రీత్యా ఏ దేశ పరిశోధనలు ఆ దేశంలోనే సాగాలని,వేరే దేశాలలోని పరిశోధనలు ఇక్కడ ఉత్పాదకతను పెంచలేవని, ఏటా రాష్ట్రంలో నాణ్యతలేని విత్తనాల వల్ల 4,5 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని, దేశవ్యాప్తంగా ఈ పరిస్థితి ఆధ్వాన్నంగా ఉందన్నారు. మన దేశం నుండి రష్యా, అమెరికా, జర్మని, టర్కి, ఆస్ట్రేలియా దేశాలకు విత్తనాలుసరఫరా చేస్తున్నామని,అయినా మన రైతాంగానికి నాణ్యత గల విత్తనాలు లభ్యం కావడం లేదని అన్నారు. ఈ అంశాన్ని బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి ప్రకటించకుండానే వ్యవసాయరంగం అభివృద్ధి దశలో ఉందని చెప్పారని, ప్రకతి వైపరీత్యాల వల్ల పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నప్పటికీ కేంద్రం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. దేశంలో 9 కోట్ల ఎకరాల పంటలు ఏటా నష్టపోతుండగా తెలంగాణలో 2022-23లో 12 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని, వరి, పత్తి, సోయా, పప్పులు, వేరుశనగ లాంటి పంటలు దెబ్బతిన్నాయని,దిగుబడులుతగ్గాయని, గత సంవత్సరం మొత్తం బడ్జెట్ 39,44,908 కోట్లు కాగా, 2023-24కు 45,03,097 కోట్లకు పెంచారు. అయినా వ్యవసాయ బడ్జెట్‌ను తగ్గించారన్నారు. గతసంవత్సరం వ్యవసాయ రంగానికి ప్రభుత్వ సహకారంలేకున్న రైతులు తమసొంత పెట్టుబడితో ఉత్పత్తిని పెంచారని, 28.5 కోట్ల టన్నుల నుండి 30.5 కోట్ల టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచారని,2 కోట్ల టన్నుల బియ్యం ఎగుమతులు చేశారన్నారు. ఈ సంవత్సరం వానాకాలం కరువులు, వరదల వల్ల వరి విస్తీర్ణం తగ్గిందని, దానికి తోడు బ్యాంకులు రుణాలు ఇవ్వలేదని, బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంలో 2023-24 సంవత్సరానికి పంట రుణాల కింద 18 లక్షల కోట్లు రుణాలు ఇస్తామని ప్రకటించారన్నారు. గతంలో 16 లక్షలు ప్రకటించిన ఆర్థికమంత్రి ప్రకటన పత్రికలకే పరిమితం అయిందని, రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వల్ల బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని, మార్కెట్‌లలో కనీస మద్దతు ధరలు అమలు జరగడం లేదని, ఏటా రైతులు వేల కోట్లలో నష్ట పోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు సంస్థలు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కై, రైతులను దివాళా తీయిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లో మార్కెట్ జోక్యం పథకం కింద 500 కోట్లు మాత్రమే కేటాయించారు. కనీసం రైతులు ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి అనుగుణంగా నిధులు కేటాయించినప్పటికీ తిరిగి అమ్మిన తరువాత ప్రభుత్వానికి వ్యయం చేసిన నిధులు వస్తాయని, రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఈ పరిస్థితులను గమనించి వ్యవసాయ బడ్జెట్‌ను పున:పరిశీలించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు. లేని యెడల దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

వేతన జీవులను వంచించిన కేంద్ర ప్రభుత్వం - టిఎస్ యుటిఎఫ్

మహబూబాబాద్ : ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవటం సమంజసం కాదని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ మురళీకృష్ణ ఎస్‌కే.యాకూబ్ ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తివేయటానికే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది అని విమర్శించారు. పరోక్ష పన్నుల ద్వారా వేతనాలనుండి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్ను వేయటమే అర్థరహితం అన్నారు. కార్పోరేట్లు, ధనికులకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న మధ్యతరగతి ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించలేదు అని విమర్శించారు. కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీ రూ 5.00 నుండి రూ 7.00 లక్షలకు పెంచారు కానీ కొత్త విధానంలో ఎలాంటి మినహాయింపులు ఉండవు అన్నారు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంత మేరకు ఉపయోగకరం అని విమర్శించారు. తక్కువ వేతనాదాయ వర్గాలు వినియోగించుకుంటున్న పాత పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ.2.50 లక్షల నుండి రూ.3.00 లక్షలకు పెంచటం నామ మాత్రమే అవుతుంది అన్నారు. పొదుపు మొత్తాలపై రాయితీని రూ.1.50 లక్షలను అలాగే కొనసాగించారు. 2014కు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి డిమాండ్ చేసిన స్టాండర్డ్ డిడక్షన్ రూ. 5.00 లక్షలు గానీ పొదుపు మొత్తాలపై రూ.3.00 లక్షలకు పెంచాలన్న డిమాండ్ కానీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ళ తర్వాత కూడా అమలు చేయలేదన్నారు. స్లాబు రేట్లు సవరణ కూడా స్వల్పంగానే ఉంతన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ధరలు ఏ మాత్రం తగ్గే అవకాశం లేదన్నారు. గృహ నిర్మాణానికి ప్రోత్సాహం లేదన్నారు. మొత్తంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రతపాదించిన బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏమాత్రం సంతృప్తిని కలిగించలేదని నిరసన వ్యక్తం చేశారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక అక్షయపాత్ర పోషిస్తుందని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డా.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని మందోనిగూడెం గ్రామంలో 20.00 లక్షలతో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధుల నుండి నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, ఎంసీఎన్ఆర్ఇజీఎస్ నిధుల నుండి రూ. 10.00 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సిసిరోడ్స్ నిర్మాణానికి తెలంగాణ తొలిమాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శంకుస్థాపన చేశారు. సర్పంచ్ బొల్ల సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పల్లెప్రగతి అనే వినూత్నమైన కార్యక్రమం ప్రవేశపెట్టి పల్లెప్రగతి ద్వారా రాష్ట్రంలో ఉన్న 12,769 గ్రామపంచాయతీలకు నెలకు తలకోకంటికి 1632/-రూపాయల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ. 256 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలోని 29 ప్రతి గ్రామానికి ఒక నర్సరీ, ఒక వైకుంఠదామం, ఒక పల్లెప్రకతి వనం, ఒక సెగ్రీగేషన్ షేడ్, ఒక డంపింగ్ యార్డు, ఒక క్రీడా ప్రాంగణం వంటి మౌళిక సదుపాయాలతో పాటు ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ వంటి సదుపాయాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ క దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీఉపేందర్ రెడ్డి ,జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, నాగేందర్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, నాయకులు రాజు,సంపత్, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామప్రజలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మరిపెడ

మునిసిపల్ కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు బుధవారం జరిగింది. మరిపెడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజులలో మొబైల్ ఫోన్స్ ఉపయోగిస్తూ విద్యార్థిని విద్యార్థులు పబ్జి, లోన్ యాప్, ఫేస్బుక్, వాట్సప్,ఇన్స్టాగ్రామ్ మొదలైన సోషల్ మీడియాలు ఉపయోగిస్తున్నారు. బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని ఫోన్లో చేసి మోసాలు చేస్తుంటారు. అలాంటి సమయంలో బ్యాంకుకు వెళ్లి మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలి. సోషల్ మీడియాలో బెట్టింగ్‌లో పాల్గొని డబ్బులు మోసపోరాదు. ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేయాలని, రైతుబంధు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పేస్తే, టెంప్ట్ అయిపోయి సమాచారం ఇవ్వకూడదని. తెలిసో తెలియకో ఒక వేళ ఇలాంటి నేరానికి గురైనప్పుడు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి లేదా 1930 నంబర్ కు ఫోన్ చేయాలి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయాలని చెప్పారు. అదేవిదంగా మరిపెడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ గారు మాట్లాడుతూ గర్ల్స్ సాధారణంగా అందంగా తయారై, ఫోటోలు దిగి, సోషల్ మీడియాలో పెడుతూ ఉంటారు. వాటిని డబ్బుల కోసం కొందరు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తుంటారు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, స్టాఫ్ సెక్రటరీ విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామ సమస్యలపై సమీక్షా సమావేశం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో ఏజెన్సీ ప్రాంతమైన లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ ఆదేశానుసారం బుధవారం మండల వైస్ ఎంపీపీ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ సమక్షంలో టేకులగూడెం గ్రామం ప్రజలందరూ కూర్చొని గ్రామ సమస్యలు అంతర్గత రోడ్ల నిర్మాణాలు, గ్రామ సమస్యలపై గ్రామ సమస్యలన్నీటిని చర్చించారు. ఈ సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని మండల అధ్యక్షుడు తాత గణేష్ హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా కల్తీ సుజాతకు అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్యం చేసుకోగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 32 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ కల్తీ కృష్ణవేణి, పొడుగుసుగుణ, బానోతు శ్రీనివాస్, రాంబాబు, వెంకటేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో భాష పండితుల నిరసన



నవతెలంగాణ-చిన్నగూడూరు

భాషా పండితులు 9,10వ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ బోధన చెప్పబోమని నిలిపివేస్తూ ఆర్ యుపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, సభ్యులు సోనీ, సతీష్ కుమార్ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహమాన్ వినతిపత్రం అందించారు. తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కానీ కోర్టు కేసుల సాకుతో భాషా పండితుల పదోన్నతులను చేపట్టడం లేదు అని అన్నారు. జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8 తరగతులను మాత్రమే బోధిస్తామని కోరుతున్నారు.

నూతన పాఠశాల భవనం నిర్మించాలి



నవతెలంగాణ-కురవి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం కింద శిథిలావస్థలో ఉన్న కురవి జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపిక చేసి నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ శాసనసభ్యుడు రెడ్యానాయక్ కు వినతి పత్రం అందజేసి శిథిలావస్థకి చేరుకున్న భవనంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వారికి తెలియజేశారు. అనంతరం జ్యోతి బసు మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడం వలన విద్యార్థులకు తరగతి గదులు సరిపోక, ఉన్న గదులు పైనుండి పెచ్చులూడి పడుతున్నాయని తెలిపారు. మనఊరు-మన బడి పథకం కింద మొదటి విడతలో ఈ పాఠశాలను ఎంపిక చేయాలని ధర్నాలు చేసినప్పటికీ పాలకులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం బాధాకరమని, ఇప్పటికైనా తక్షణమే స్పందించి నూతన పాఠశాల భవనం నిర్మించాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమ్మిశెట్టి మురళి, మండల నాయకులు మహేష్, ప్రవీణ్, అనిల్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దవంగర

మహిళలంతా ఆర్థిక సాధికారిత సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. బుధవారం చిట్యాలలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం వ్యాప్తంగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఉపాధి కల్పనకుకృషి చేస్తున్నాడన్నారు. ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ నేర్పించడంతో పాటుగా,ఉచిత భోజనవసతి,ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజు, పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్, కొయ్యేడి యాకయ్య, మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, సీసీలు సుధాకర్, సీఏలు రాయిపెల్లి మమత, తోట స్వాతి, గుంటుక రమ, యాసరపు వీరాస్వామి, ట్రైనర్ తగురి శ్రీలత పాల్గొన్నారు.

రైతు బంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కన్నాయిగూడెం

సర్వాయి గ్రామంలోని సారలమ్మ గుడి వద్ద రైతు బంధు సమితి క్యాలెండర్‌ను రైతు బంధు సమితి ములుగు భూపాలపల్లి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బారాస ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి తెలంగాణ ప్రజల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలెం శారద చిరంజీవి, ఎంపీటీసీ అలెం నర్సాక్క, రాంబాబు,సర్పంచ్ దుర్గం నారాయణ ట్రస్టు బోర్డు డైరెక్టర్ పొడెం శోభన్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య,తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు తుడుం దెబ్బ మండల నాయకుడు మురళి, కావేరి చిన్ని కృష్ణ మాజీ సర్పంచ్ సమ్మయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు కొనసాగించండి : డిఆర్డిఏ పిడి

నవతెలంగాణ-మహబూబాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశలు కొనసాగించేందుకు యువత కృషి చేయాలని డిఆర్డిఏ పిడి సన్యాసయ్య పిలుపు నిచ్చారు . మహబూబాబాద్లా కేంద్రంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ఆధ్వర్యంలో కెవిపిఎస్ డైరీని డిఆర్‌డిఓ సన్యాసయ్యా ఆవిష్కరించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ బహుజన విద్యార్థి నాయకులు మంద శశి కుమార్,మీసాల సురేష్, సురుగు రంగయ్య, ఏఎస్‌డబ్ల్యూ నాగరాజు, డిఆర్‌డిఓ ఏవో వెంకటేశ్వర్లు, మహేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సీతక్కకు పార్టీ శ్రేణుల ఘన సత్కారం

నవతెలంగాణ-ములుగు

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 15 రాష్ట్రలు,75 జిల్లాలు,4000 కిలోమీటర్లు కొనసాగి నిన్నటితో ముగిసిన రాహుల్ గాంధీ పాదయాత్రతఈ యాత్రలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రతి రాష్ట్రంలో 5 రోజులు రాహుల్ గాంధీ అడుగులో అడుగేసుకుంటూ నడిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్కను పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, మామిడి శెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు, నల్లెల భరత్,చంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యా బోధనను అందిస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని కార్లాయి గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఎంపికైన పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న తహసీల్దార్ చందా నరేష్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, హాజరు నమోదుతో పాటు వారు తమ పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటూ మెరుగైన ప్రతిభ కనబరచాలన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్తీ నర్సయ్య, జడ్పీటీసీ పులుసం పుష్పలత, ఎంపీడీఓ భారతి, ఎంఈఓ శ్రీదేవి, ఐటిడిఏ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఉపాధ్యాయులు పొనుక విజయ్ కుమార్, ఈసం సమ్మయ్య,అశోక్, వాసం పాపయ్య పాల్గొన్నారు.

జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం మండల అధ్యక్షుడుగా శ్రీకాంత్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ శ్రీకాంత్ గౌడ్ ను జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్ ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ తెలిపారు. బొమ్మ శ్రీకాంత్ గౌడ్ గౌడ విద్యార్థులు, యువజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ, వారిని ఐక్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించినందుకు ఆయన సేవలను వినియోగించుకునేందుకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు కిరణ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌడ జాతి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కసాయి కుటుంబాన్ని నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాలలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న బోజన సౌకర్యాన్నిబుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ తమ ప్రభుత్వ హయాంలో అనేక కళాశాలలు తీసుకువచ్చి పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యేకు కళాశాలలకు పక్క భవనాలు కావాలన్న విషయం తెలియదా అని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రశ్నించారు. మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాలలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న బోజన సౌకర్యాన్ని భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కుశ్రీ హర్షిణి రాకేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రిగా,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్యమంత్రిగా వ్యవహరించిన మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో విద్యాభివద్ధి చేశామని అబద్దాలు ఆడుతున్నాడని, కళాశాలలు తీసుకువస్తే మరి ఎక్కడ ఉండి విద్యార్థులు చదువుకుంటారని ఎద్దేవా చేశారు. అయితే 40ఏండ్ల క్రితమే అమెరికాకు పోయిన ఎమ్మెల్యే కుటుంబం ఈ ప్రాంతానికి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఏ కుటుంబంలో నుంచైనా ఒక్కరు అమెరికాకు పోయి ఎంతో కొంత సంపాదించుకుంటారని, సంపాదించిన దానిలో కన్నతల్లిలాంటి ఊరికో... చదువుకున్న బడి అభివద్ధికో ఇస్తుంటారు. కానీ ఎమ్మెల్యే కుటుంబం మాత్రం ఏ ఒక్కరికి సాయంచేసిన దాఖలాలు లేవని, కనీసం ఎమ్మెల్యే సొంత గ్రామమైన ధన్వాడలో రూపాయి ఖర్చు చేసి అభివద్ధి చేయలేదని ఆయన విమర్శించారు.

పట్టపగలే దొంగల బీభత్సం

ఆరు తులాల బంగారం లక్ష నగదు అపహరణ

నవతెలంగాణ-గణపురం



పట్టపగలే దొంగలు బీభత్సం సష్టించారు. ఇంట్లో లేని విషయాన్ని పసిగట్టిన దుండగులు తాళాలు పగలగొట్టి ఆరు తులాల బంగారాన్ని లక్ష నగదు అపహరించిన సంఘటన గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన బండారి చెరాలు ఆయన భార్య అరుణతో కలిసి బుధవారం వ్యవసాయ పనిలో నిమిత్తం వెళ్లారు. అది గమనించిన దుండగులు ఇంట్లో చొరబడి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న ఆరు తులాల బంగారం లక్ష నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు పేర్కొన్నారు. వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉండడంతో అరుణ లోపలికి వెళ్లి చూడగా బీరువా తీసి ఉండడం డబ్బులు బంగారం పోయినట్లు తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై అభినవ్ కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం రప్పించి దర్యాప్తు చేస్తున్నారు.

హామీలు అమలు పరచడంలో కేంద్ర్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

విద్య, వైద్యం ,నిరుద్యోగంపై నిర్లక్ష్యం..

సింగరేణి కార్మికులపై చిన్న చూపు..

వైయస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్



నవతెలంగాణ-భూపాలపల్లి

హామీలు అమలు పరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని విద్యా వైద్యం నిరుద్యోగ పై నిర్లక్ష్యం చేస్తున్నాయని సింగరేణి కార్మికులకు పై చిన్నచూపు చూస్తున్నాయని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు మాటలు కోటలు దాటవు చేతలు గడప దాటవు అన్నట్టుగా పాలన కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ 9 సంవత్సరాలలో 12సార్లు గ్యాస్ ధరలు నిత్యావసర ధరలు అమాంతం పెంచడాని నిరుద్యోగులకి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారని యువతని మోసం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానని నమ్మించిన బిజెపి అనేకమంది రైతులని మోసం చేసిందని పెట్రోల్ డీజిల్‌ధరలు అమాంతం పెంచి తెలంగాణ ప్రజల నుండి 30 లక్షల కోట్ల రూపాయల దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చి 700 మంది రైతులను ఢిల్లీలో చంపేసిన పరిస్థితి నెలకొందన్నారు. ఎల్ఐసి సింగరేణి లాంటి సంస్థలను ప్రైవేటుపరం చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బిజెపి పట్టు పట్టిందని వివరించారు. రాష్ట్రంలో కేసీఆర్ ఏమి తక్కువ కాదని రైతుల పక్షాన ఒక్క సరైన నిర్ణయం తీసుకోలేదని రైతు ఆత్మహత్యలపై కేసీఆర్ అసలు స్పందించడం లేదని ఆరోపించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ నెంబర్వన్ ఉందని కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసిండని విద్య వైద్య ఉపాధి లో అభివద్ధి శూన్యమని పేద ప్రజలతో ఏ సి డి పేరుతో విద్యుత్ బిల్లులు పెంచడం జరిగిందని వివరించారు.. దరనితో చెప్పుల అరిగెటట్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సమస్యలు పరిష్కారం కావడం లేదని జీవో నెంబర్ 58 ద్వారా ఇల్లు లేని ప్రతి పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని పేదవాడికి ఇండ్ల పట్టాలు ఇస్తామని సొంత జాగా ఉన్నవారికి ఐదు లక్షల వరకు రుణం సబ్సిడీ మంజూరు చేస్తామని ఎన్నికలలో అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కానీ అమలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు భూపాలపల్లి జిల్లాలో ఉన్నా కూడా కనీసం జిల్లాలో తాగడానికి మంచినీరు కరువైపోయిందని దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసి రాష్ట్రంలో నిరుపేదలకి ఇందిరమ్మ ఇండ్లను మహిళల అందించిన ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ 108 %ဖ% 104 యంత్ర లక్ష్మి అనేక నీటిపారుదల చెక్ డ్యామ్ లో ఒకేసారి జంబో డీఎస్సీ పేరుతో 35 మంది టీచర్లను నియమించి 5000 మంది ఎస్ఐలను నియమించిన మహానేత వైఎస్ఆర్ అని రైతుల పక్షపాతి అని తెలిపారు. ఆర్టీసీ చార్జీలు పెంచి కరెంట్ బిల్లులు పెంచి కేసీఆర్ కుటుంబం పేద ప్రజల రక్తం తాగుతున్నారని దుయ్యపట్టారు.

సింగరేణిలో కార్మికుల హక్కులను తెలంగాణ ప్రభుత్వం కాలరాస్తూ వస్తుందని సింగరేణి బిడ్డల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ఏం చేసిందని సింగరేణిలో కారుణ్య నియమకాలు మొదటి నుండి ఉన్నాయని మెడికల్ దందాతో లక్షల కోట్ల రూపాయలు టిఆర్ఎస్ నాయకులు సంపాదించుకున్నారన ఆరోపించారు. సింగరేణి కార్మికులకి ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో అనేక సందర్భాలు చెప్పడం జరిగిందని సింగరేణి ప్రాంత అభివద్ధికి రైల్వే లైన్ ఇప్పుడు వరకు మంజూరు చేయలేకపోయారని రోడ్డు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆరోపించారు.

జిల్లాలోని డి ఎం ఎఫ్, సి ఎస్ ఆర్ నిధులను వేరే జిల్లాలకు తీసుకెళ్లే అభివద్ధి చేసుకుంటుందని ముఖ్యమంత్రి ఇక్కడ భూమి నీరు గాలి కలుషితమవుతున్నాయని జిల్లా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

జిల్లాలో కనీసం ఫుడ్ ఇండస్ట్రీ గాని సింగరేణి శుద్ధికరణ కర్మాగారాలు తీసుకొస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగిందని, జిల్లాలో ప్రభుత్వ గురుకులం హాస్టల్ లో ఉండే పిల్లలకి సరైన వసతులు లేక విద్యకి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో చదువుకుంటున్న విద్యార్థుల బస్ పాసులు అమాంతం మూడు రెట్లు పెంచడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతానికి కషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లాయూత్ ప్రెసిడెంట్ దొండపాటి మధుకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నడిగొట్టి కుమార స్వామి, భూపాలపల్లిటౌన్ అధ్యక్షులు కస్తూరి రమేష్, మండలాల అధ్యక్షులు సొక్కమ్ సదయ్య, పల్లబోయిన తిరుపతి, నరేష్, మారపల్లి సుధాకర్, మెరుగు కష్ణ, అల్లి అర్జున్ ,మహిళా అధ్యక్షురాలు మహమ్మద్ సమీరా, శ్రీలత , కొలిపాక మౌనిక, నాయకులు తిరుపతి, క్రాంతి, నరేష్, రాజేష్, చుక్క మోహన్, సారంగపాణి, శేఖర్, సారంగప్ప, బిక్షపతి, సత్యం, స్వామి ,నరేష్, శ్రీనివాస్ ,కిరణ్ ,సతీష్ ,ప్రవీణ్ పాల్గొన్నారు.

మిరపపై తామర పురుగు విజృంభన..



పూత, కాత మాయం.. చేతికందని దిగుబడి

ఈ యేడాదీ..రైతులకు నష్టమే..!

నవతెలంగాణ-నర్సంపేట

మిరప పంటపై తామర పురుగు దాడి విజృంభన తాండవిస్తుంది..వేలదిగా పెట్టుబడి పెట్టిన రైతులు బెంబెలెత్తున్నారు.ఎన్నో యేండ్లగా మిర్చి పంట సాగు చేయడంలో అపారమైన అనుభవం ఉన్న రైతులు కూడా తామర పురుగు దాడి నుంచి పంటను కాపాడుకోలేక పోతున్నారు. కిందటేడాది పంట చేతికొచ్చే దశలో వడగండ్ల వానతో తుడి చిపెట్టుకపోయి పీకలలోతుల్లో మిర్చి రైతు కూరుకపో యాడు. ఈసారైనా ఆదుకుంటుందనే ఆశతో సాగు చేసిన రైతులకు చేదుఅనుభవమే మిగిల్చింది..తమర పురుగు పం టను నాశనం చేస్తుంది. వాటి నుంచి కాపాడుకునేందుకు నానా రకాల మందులను పిచికారి చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు.సాధారణ పెట్టుబడుల కు రెండింతలా ఖర్చుచేశామని, పెట్టుబడుల భారం పెరిగిం దేగాని చేతికిపంట చిక్కిందిలేదని ఆవేదనవ్యక్తం చేస్తున్నా రు.

ఆకు, పూత, కాతపై తామర పురుగు ఉప్పెనలా దాడి..

వరంగల్ జిల్లాలో దాదాపు 8వేల ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో మిరప పంటను సాగు చేశారు. ప్రధానంగా నర్సంపేట డివిజన్‌లోని నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో 4,558 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. చపటా, వండర్‌హార్డ్ తదితర రకాల మిర్చిని రైతులు సాగు చేసి ఎకరాకు రూ.50 నుంచి 60 వేల పైగా పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం పూత, కాత దశలో ఉంది. కొద్ది రోజుల్లో పంట చేతికొస్తుందని రైతులు ఆశిస్తున్న తరణంలో తామర పురుగు దాడి ఉప్పెనలా సోకి తీవ్రంగా దెబ్బతీసింది. చెట్టు ఆకు ముడుతలు పట్టి తొలిచేస్తుంది. పూత లేకుండ పోతుంది. అక్కడక్కడ కాత వచ్చినా రాలిపోతూ చెట్టు బలహీనంగా మారిపోతుంది.

పంట మార్పిడే శాశ్వత పరిష్కారం: డీఎస్ జ్యోతి, ఉద్యానవన అధికారి, నర్సంపేట

కిందటేడాది నుంచి మిరప పంటపై తామర పురుగు దాడి విపరితంగా ప్రభావం చూపుతుంది.రైతులు వరసగా మిరప పంటను సాగు చేయడం వల్ల వివిధ రకాల తెగుళ్ల ఆశిస్తున్నాయి. వీటికి మించి తామర పురుగు దాడి పంటను తీవ్రంగా దెబ్బతీయడం కన్పిస్తుంది.కిందటేడాది శాస్త్రవేత్తలు పర్యటించి తామర పురుగు నివారణకు శాశ్వత పరిష్కారం కేవలం పంట మార్పిడి వల్లనే సాధ్యమౌతుందని తేల్చిచెప్పారు. రైతులు దీనిని గుర్తించి పంట మార్పిడిని విధానాన్ని అనుసరించాలి. మొక్కజొన్న, ఇతర పంటలను సాగు చేయడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుంది. మొక్క బలవర్ధకంగా ఎదుగుతుంది.

సాధారణ తామర పురుగులు: లార్వ, పురుగు ప్రధానంగా ఆకుల అడుగు బాగం, కాయల నుంచి రసాన్ని పీల్చడం ద్వారా పంటను దెబ్బతిస్తాయి. దీనివల్ల ఆకుల వంకర తిరిగి పైకి ముడుచుకొని, ఎండిపోవడం, పువ్వులు రాలడం, మొక్క గిడసారటం, కాయలపై గోకిన మరకలు ఏర్పడుతాయి. ఇది నీటి పారుదల లేని, పొడి వాతవరణ పరిస్థితుల్లో అధికంగా ఆశిస్తుంది. కొత్త రకం తామర పుగులు ప్రధానంగా పువ్వులు, ఆకుల అడుగుల భాగంలో గుంపులుగా ఆశిస్తాయి. లార్వా ఆకుల దిగుబడి నుండి రసాన్ని పీలుస్తుంది,. పూత అధికంగా రాలి తద్వారా కాయ ఉత్పత్తి తగ్గుతుంది. ఇతర తామర పురుగులకు భిన్నంగా ఈ పురుగు ఈశాన్య రుతు పవనాల వల్ల కలిగే వర్షపాతంలో అధికంగా ఆశిస్తుంది.

పంటలో కొత్త రకం తామర పురుగులు, నియంత్రణ కోసం సమీకృత యాజమాన్య పద్ధతి: పంటల సీజన్‌ను ముదుకు తీసుకెళ్లడం ద్వారా పూత సమయంలో ఈ తామర పురుగుల ఆశించకుండా కాపాడుకోవచ్చు. ఈ పురుగును తట్టుకోగలిగే అందుబాటులో ఉన్న రకాల స్వల్ప కాల వ్యవధి గల రకాలను సాగు చేయాలి. ఇమిడాక్లోప్రిడ్ 8 గ్రాములు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి. టన్ను బాగా కుళ్లిన ఎరువు లేదా కంపోస్టులో ఎకరానికి 200 కిలోల వేప చెక్కను, 500 కిలోల వర్మి కంపోస్టు అందించాలి. మొక్కను ప్రధాన పొలంలో నాటిన పది హేను రోజుల తర్వా ఫిప్రపోనిల్ 10 గ్రాముల గుళికలను నేలకు అందించాలి, త్రిప్స్ నుంచి నిరోధకతను పెంపొందించానికి మొక్కలకు సరిపడ పొటాష్ ఎరువు వాడాలి. సిఫార్సు చేసిన మేరకు మాత్రమే ఎరువులను వాడాలి. అధిక మొత్తంలో నత్రజని ఎరువుల వినియోగాన్ని నివారించాలి. మట్టిలో ఈ పురుగు కోశస్త దశలను తగ్గించడానికి 25 నుంచి 30 మైక్రాన్‌ల మందం కలిగిన వెండి పాలిథిన్ షీట్‌లతో మల్చింగ్ ఏర్పాటు చేయాలి.మిరప ప్రధాన పొలంలో నాటడానికి మూడు నంచి నాలుగు వారాల ముందుపంట చుట్టూ 2 నుంచి 3 వరసల పొడువుగా పెరిగే జొన్న, మొక్కజొన్న, సజ్జ, పశు గ్రాస గడ్డి దట్టగా విత్తాలి. మిరప మొక్కజొన్న, జొన్న, బొబ్బరను అంతర పంటగా 10:3:1 నిష్పత్తి వరసలలో సాగు చేయాలి. అంతరకృషి చేయడం ద్వారా మిట్టిలోని కోశస్త దశలను నివారించవచ్చు. పురుగు తీవ్రంగా ఆశించిన మొక్కలను పీకి గుంతలో పాతి పెట్టడం లేదా కాల్చాలి. పురుగు తీవ్రత పర్యవేక్షణ, సామూహిక నివారణ కోసం నీలి జిగురు అట్టలను ఎకరాకు 40 నుంచి 50 చొప్పున పంట ఎత్తులో ఏర్పాటు చేయాలి. సాధ్యమైనంత వరకు డ్రిప్ విధానంలో సాగు నీరు అందించాలి. పురుగు సహజ శత్రువుల సంరక్షణకై రసాయనిక పురుగు మందులను సాధ్యమైనంత వరకు పిచికారి చేయకుండా బదులుగా మొక్క ఆధారిత పుగు మందులైన ఎన్‌ఎస్‌కేఈ 5 శాతం లేదా నూనె 3 శాతం 3 మిల్లీ లీటర్‌లు, కానుగ నూనె 3 మిల్లీ లీటర్లు, వావిలి సారం 50 నుంచి 80 మిల్లీ లీటర్లు పిచికారి చేయాలి. బ్యూవేరియా బాస్సియాన 4 గ్రాములు, పిస్సియోడామనస్ ఫ్లూరియోసెన్స్ 20 గ్రాములు నీటికి లేదా బాసిల్లాస్ అల్బాస్ 20 గ్రాముల లీటర్ నీటికి కలిపి మొక్క పూర్తి తడిచే విధంగా పిచికారి చేయాలి.